teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 392 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 5 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష హాల్ టికెట్లలో స్వల్ప మార్పులు

**అభ్యర్థులకు వివరణ ఇచ్చిన టిఎస్పీఎస్సీ**

**పరీక్ష సమయం, తేదీల్లో మార్పులు లేవంటూ కమిషన్ స్పష్టం**



హైదరాబాద్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు జూన్ 1వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి టీజీపీఎస్సీ వెబ్‌సైట్లో అందుబాటులోకి వచ్చాయి. అయితే గ్రూప్ 1 ప్రిలిమ్స్ హాల్ టికెట్లలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) స్వల్ప మార్పులు చేసింది. అందులో కొత్తగా కుల ధృవీకరణకు సంబంధించిన క్రీమీలేయర్, నాన్‌క్రీమీలేయర్, ఈడబ్ల్యూఎస్ వివరాలను పొందుపరిచింది. ఈ మేరకు

మిగతా 2 లో



## లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ బీజేపీ మధ్య టైట్ ఫైట్

**చెరో 8 స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బీజేపీలు**

**అనూహ్యంగా సీట్ల సంఖ్యను పెంచుకుంది బీజేపీ**

**మజ్లిస్ కంచుకోట హైదరాబాద్‌ను దక్కించుకున్న ఎంఐఎం**

**ఎక్కడా ప్రభావం చూపలేకపోయిన బీఆర్ఎస్ పార్టీ**

హైదరాబాద్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్–బీజేపీ మధ్య టైట్ ఫైట్ నడిచింది. మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. కాంగ్రెస్– బీజేపీ మధ్య చివరి వరకూ హెూరాహెూరీ నడిచింది. చెరో 8 స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఇక ఎప్పటిలాగే మజ్లిస్ కంచుకోట హైదరాబాద్‌ను ఎంఐఎం దక్కించుకుంది. ఇక్కడ ఆశ్చర్యపోయే విషయం

మిగతా 2 లో

# నెక్స్ట్ ఎవరు..?



## హాట్ టాపిక్‌గా మారిన తదుపరి ప్రధాని..?

## లోక్ సభ ఎన్నికల్లో "ఓటర్ల" విలక్షణ తీర్పు

**మెజార్టీ లేక అనివార్యంకానున్న సంకీర్ణ సర్కార్**

**మోదీ నాయకత్వంపై వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం**

**వ్యతిరేకులంతా ఏకమవుతారా.. లేక మోదీకే జై కొడతారా**


**అంచనాలను అందుకోని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు**



దేశంలో లోక్ సభ ఎన్నికల ప్రక్రియ మంగళవారం ముగిసింది, ఫలితాలూ వచ్చేశాయి. కానీ ఇక్కడే ఓటర్లు విలక్షణ తీర్పును ఇచ్చారు. ఇంతకాలం మోదీ 3.0 సర్కార్ వస్తుందని అంతా అనుకున్నా అది సాధారణంగా సాధ్యమయ్యే పరిస్థితి కానరావడంలేదు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు సైతం అటు ఇటుగానే అయ్యాయి. అన్నీ ఉత్తి ముచ్చట్లే అయ్యాయి. ఒక్కో ఎగ్జిట్ పోల్ ఒక్కో నెంబర్ ప్రకటించాయి. కానీ ఎగ్జాక్ట్ పోల్స్ వచ్చాక గానీ అసలు తత్వం బోధపడలేదు రాజకీయ నేతలు, ప్రజలకు. ఇప్పుడు ఏ స్వతంత్ర జాతీయ పార్టీ కూడా అన్ని స్థానాలకు గెలవనందున్న సంకీర్ణ ప్రభుత్వంమే అనివార్యం కానున్నది. ఈ పరిస్థితిలో ప్రధాని ఎవరు అనేది చర్చగా మారింది.

మిగతా 2 లో





## ఫలితాలు ఎలా ఉన్నా కేంద్రంలో రాహుల్ గాంధే ప్రధాని

**అతి త్వరలో కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం**

**పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వేళ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



తెలంగాణ బ్యూరో, జూన్ 04 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వేళ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ఫలితాలపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అతి త్వరలో కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం కాబోతోందని షాకింగ్ కామెంట్స్ చేశారు. అంతేకాదు ఫలితాలు ఎలా ఉన్నా కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారని

మిగతా 2 లో

## ఎగ్జిట్ పోల్స్ అంచనాలను అందుకున్న ఆపరేషన్ చాణక్య

**తెలంగాణ లోక్ సభ ఫలితాల్లో 99% నిజమైన సర్వే రిపోర్ట్**

**దేశవ్యాప్తంగా బీజేపీకి ఆధిక్యం అంచనా కూడా అంతే**

తెలంగాణ బ్యూరో, జూన్ 04 (తీన్మార్ న్యూస్): దేశమంతా ఆసక్తిగా ఎదురు చూసిన లోక్ సభ ఎన్నికల ఫలితాలు రానే వచ్చాయి. దేశవ్యాప్తంగా ఏడు దశల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఫలితాల కౌంటింగ్ మంగళవారం ముగిసింది. దీంతో సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను విడుదలలో కొన్ని చాలా వరకు అంచనాలను తప్పాయి. కాగా తెలంగాణలో ప్రముఖ రాజకీయ ఎన్నికల ఫలితాల మరియు స్ట్రాటజీ సంస్థ ఐన ఆపరేషన్ చాణక్య

మిగతా 2 లో




## లోక్ సభ ఎన్నికల కోడ్‌లో పట్టుబడ్డ సొమ్ము 200కోట్లు

**మీడియా నివేదికలో వెల్లడించిన ఎన్నికల అధికారులు**

హైదరాబాద్, జూన్ 4 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు మే 13న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఎన్నికల నేపథ్యంలో మార్చి 16 నుంచి రాష్ట్రంలో మోడల్ కోడ్ అమల్లోకి వచ్చింది. నాటి నుంచి నేటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల దాదాపు రూ.200 కోట్ల

మిగతా 2 లో






## గులాబీలో రేకెత్తుతున్న గుబులు

**ప్రతిపక్షంలోకి రాగానే బీఆర్ఎస్ కు విపత్కర పరిస్థితులు**

**ఒక్క స్థానం కూడా రాకపోవడంతో నిరాశలో బీఆర్ఎస్**

**పార్టీపై చూపనున్న లోక్ సభ ఎన్నికల ప్రభావం**

**కారులోని నేతలు పార్టీ వీడే అవకాశం ఉందని అంచనా**

ప్రత్యేక తెలంగాణగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారం చేపట్టి తిరుగులేని పార్టీగా ఎదిగిన బిఆర్ఎస్ పార్టీకి ఒకసారి ప్రతిపక్షంలోకి రాగానే విపత్కర పరిస్థితులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్న విషయం తెలిసిందే.

తెలంగాణ బ్యూరో, జూన్ 04 (తీన్మార్ న్యూస్):ఆ పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చిందో రాలేదో చివరికి గులాబీ పార్టీలోని కీలక నేతలందరూ కూడా పార్టీని వీడి అధికారంలో ఉన్న కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే రానున్న రోజుల్లో మిగతా నేతలు కూడా కారు పార్టీని వీడే అవకాశం ఉంది అని అందరూ అంచనా వేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో సత్తా

మిగతా 2 లో

## లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై స్పందించిన కేటీఆర్


**లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయి**

**తప్పకుండా మళ్ళీ పుంజుకుంటాం**

హైదరాబాద్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పార్టీ స్థాపించి 24 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో అన్ని రకాల ఎత్తుపల్లాలను చూశామన్నారు. అద్భుతమైన విజయాల తోపాటు అనేక ఎదురుదెబ్బలు, ఎదుర్కొన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే మాకు అతి పెద్ద గౌరవమన్నారు

మిగతా 2 లో






## ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు పూనుకున్న సర్కార్

**ఐదుగురితో కమిటీకి నిర్ణయం**

**దీనికి అనుగుణంగా డిసెంబర్‌లోనే చట్టం తీసుకొచ్చేలా ప్లాన్**

హైదరాబాద్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ బడుల్లో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికోసం ఐదుగురితో కమిటీని వేయాలని

మిగతా 2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు రాధాకిషన్ రావుకు ఎస్కార్ట్ బెయిల్

**తల్లి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు అనుమతినిచ్చిన నాంపల్లి కోర్ట్**



హైదరాబాద్, జూన్ 4 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు, సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు నాంపల్లి కోర్టు ఎస్కార్ట్ బెయిల్ మంజూరు చేసింది. తల్లి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు మంగళవారం

మిగతా 2 లో

# ఫలితాలు ఎలా ఉన్నా కేంద్రంలో రాహుల్ గాంధే ప్రధాని

**మొదటి పేజీ తరువాయి**

జోస్యం చెప్పారు. బీజేపీ కులమతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో బుద్ధి చెప్పినా కేసీఆర్‌లో మార్పు రాకపోవడంతో.. మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు చావుదెబ్బ కొట్టారని అన్నారు. కాగా ఇప్పటి వరకు బీఆర్ఎస్ హైకమాండ్ గాని, ఇతర ముఖ్య నేతలు గాని కాంగ్రెస్ లో పార్టీ విలీనం గురించి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ప్రకటన చేయకపోవడం గమనార్హం. కాగా, కేంద్రంలో ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 296 సీట్లు, ఇండియా కూటమి 228 సీట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నాయి.

# గులాబీలో రేకెత్తుతున్న గుబులు

**మొదటి పేజీ తరువాయి**

చాటడం అటు గులాబీ పార్టీకి తప్పనిసరిగా మారిపోయింది. అయితే కేసీఆర్ బరిలోకి దిగి ఇక తమ పార్టీ అభ్యర్థులు అందరినీ గెలిపించుకునేందుకు తీవ్రంగా శ్రమించినప్పటికీ.. ఇక ఫలితం లేకుండా పోయింది అన్నది అర్థమవుతుంది. ఇటీవల విడుదలైన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలలో టిఆర్ఎస్ పార్టీ ఒక్క విజయం కూడా లేదు అని చెప్పాయి. అయితే చెప్పినట్లుగానే ఇప్పుడు కౌంటింగ్ లో కూడా ఇదే జరుగుతుంది అన్నది తెలుస్తుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్పార్టీ ఆరు స్థానాలలో... రాష్ట్రంలో పట్టు సాధించిన బిజెపిపార్టీ ఏడు స్థానాలలో లీడింగ్ లో కొనసాగుతోంది. మరోవైపు తమ కంచు కోటా అయిన హైదరాబాదులో ఎంఐఎం ఎప్పటిలాగానే లీడ్ లో ఉంది. కానీ బిఆర్ఎస్ పార్టీ మాత్రం ఒక్క దగ్గర కూడా లీడ్ సాధించకపోవడం గమనార్హం. ఈ రిజల్ట్స్ అటు కెసిఆర్ దిమ్మతిరిగేలా చేస్తున్నాయని అర్థమవుతుంది. ఈ క్రమంలోనే ఒక సీట్ కూడా రాకపోతే కేసీఆర్ పరువు పోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు కూడా అంచనా వేస్తున్నారు. అదే సమయంలోకారు పార్టీ ఖాళీ కావడం ఖాయమని అంచనా వేస్తున్నారు. పూర్తి కౌంటింగ్ పూర్తయ్యేసరికి ఏం జరుగుతుందో చూడాలి.

# లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై స్పందించిన కేటీఆర్

**మొదటి పేజీ తరువాయి**

కేటీఆర్. ఒక ప్రాంతీయ పార్టీగా వరుసగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో 63 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, 2018లో 88 అసెంబ్లీ స్థానాలతో రెండవసారి ప్రభుత్వాన్ని విజయవంతంగా ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం శాసనసభలో 39 సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా కొనసాగుతున్నాం. ప్రజా పక్షాన పోరాడేందుకు అవకాశమిచ్చారన్నారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతామన్నారు కేటీఆర్. మంగళవారం వచ్చిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కచ్చితంగా నిరాశను కలిగించాయన్నారు. అయినా ఎప్పటిలాగే మరింత కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకుంటామన్న విశ్వాసం ఉందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఫీనిక్స్ పక్షి లెక్క తిరిగి పుంజుకుంటామన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు రాధాకిషన్ రావుకు ఎస్కార్ట్ బెయిల్

**మొదటి పేజీ తరువాయి**

సాయంత్రం 6 గంటల వరకు అనుమతించింది. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు రాధాకిషన్ రావును జైలు ఎస్కార్ట్ సిబ్బంది చంచల్‌గూడ నుంచి ఆయన తల్లి అంత్యక్రియలు జరిగే గ్రామానికి తీసుకెళ్లారు. రాధాకిషన్ రావు తల్లి పొట్లపల్లి సరోజిని దేవి(98) ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆయన జైలుకు వెళ్లినప్పటి నుంచి ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. అంత్యక్రియల కోసం ఆమె డెడ్ బాడీని సొంత ఊరైన జనగామ జిల్లా చిల్పూరు మండలం పల్లగుట్టకు తరలించారు.

# గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష హాల్ టికెట్లలో స్వల్ప మార్పులు

**మొదటి పేజీ తరువాయి**

సవరించిన హాల్‌టికెట్లను జూన్ 3న మధ్యాహ్నం నుంచి వెబ్‌సైట్లో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ ఓ ప్రకటనలో తెలిపారు. హాల్‌టికెట్లలో మార్పులు చేసిన విషయాన్ని టీజీపీఎస్సీ అభ్యర్థులకు మొబైల్ ఫోన్లకు ఎస్ఎంఎస్‌ల ద్వారా తెలిపింది. అయితే పరీక్ష కేంద్రం, రిజిస్ట్రేషన్ నంబర్, పరీక్ష సమయం, తేదీ వంటి వివరాల్లో ఎలాంటి మార్పు చేయలేదని కమిషన్ స్పష్టం చేసింది. తాజా మార్పుల దృష్ట్యా సవరించిన హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుని, వాటినే పరీక్ష రోజున ఎగ్జాం సెంటర్లకు తీసుకురావాలని కమిషన్ సూచించింది.

**టీజీపీఎస్సీ గ్రూప్ 1 హాల్ టికెట్లలో చోటు చేసుకున్న మార్పులివే**

జూన్ 1వ తేదీన విడుదలైన హాల్‌టికెట్లలో కులవివరాలు ఉన్నప్పటికీ క్రీమీలేయర్, నాన్‌క్రీమీలేయర్ వివరాలు అందులో పేర్కొనలేదు. మెయిన్స్, ఇంటర్వ్యూల వరకు ప్రిలిమినరీ హాల్‌టికెట్ కీలకమని దీన్ని తుది నియామకాల వరకు భద్రపరచుకోవాలని టీజీపీఎస్సీ ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

అలాగే గ్రూప్–1 ప్రిలిమినరీ హాల్‌టికెట్‌పై గత మూడునెలల్లో తీసుకున్న పాస్‌పోర్టు ఫొటోను మాత్రమే అతికించి, పరీక్షకు వచ్చే ముందుగానే ఫొటో అతికించాలని పేర్కొంది.

హాల్‌టికెట్‌పై అభ్యర్థి సంతకాన్ని ఇన్విజిలేటర్ సమక్షంలో చేయాలన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే హాల్‌టికెట్‌పై ముద్రించిన నిబంధనల్లో స్పష్టం చేశామని, ఆ వివరాలను అభ్యర్థులు చదువుకోవాలని సూచించింది.

అలాగే ఫొటో ఐడెంటిటీ కోసం పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటరు ఐడీ, ఆధార్ కార్డు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపుకార్డు, డ్రైవింగ్ లైసెన్సు వంటి ఏదైనా ఒక ఒరిజినల్ గుర్తింపుకార్డును తప్పనిసరిగా పరీక్ష కేంద్రం వద్ద ఉండే సిబ్బందికి చూపించాలని కోరారు.

# ఈటెల రాజేందర్ గెలుపు ముదిరాజ్‌ల అభివృద్ధికి మలుపు

**అభినందనలు తెలిపిన మెపా రాష్ట్ర కమిటీ**



హన్మకొండ, జూన్ 04 (తీన్మార్ న్యూస్): మంగళవారం మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ) కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మంగళవారం వెలువడిన పార్లమెంట్ ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలోని మల్కాజిగిరి స్థానంలో 350000 పైచిలుకు మెజార్టీతో గెలిచిన ముదిరాజ్ ముద్దుబిడ్డ ఈటల రాజేందర్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ పక్షాన హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర కమిటీ ప్రకటించింది. రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈటెల రాజేందర్ గెలుపు ముదిరాజుల మలుపు కావాలని, కేంద్రంలో మంత్రి పదవి ఇచ్చి ముదిరాజులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజుల గలాన్ని బలాన్ని పార్లమెంట్లో వినిపించడానికి ఈటెల రాజేందర్ కు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈటలనీ గెలిపించిన మల్కాజిగిరి ముదిరాజ్ లకు, రాష్ట్రంలో అన్ని ముదిరాజ్ సంఘాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు నీరటి రాజు ముదిరాజ్, కూతురు రాజు ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్, సింగారపు రామకృష్ణ, పెండ్యాల కృష్ణ, తాళ్ల రవీందర్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# నెక్స్ట్ ఎవరు..?

## హాట్ టాపిక్‌గా మారిన తదుపరి ప్రధాని..?



తెలంగాణ బ్యూరో, జూన్ 04 (తీన్మార్ న్యూస్): దేశంలో లోక్ సభ ఎన్నికల ప్రక్రియ మంగళవారం ముగిసింది, ఫలితాలూ వచ్చేశాయి. కానీ ఇక్కడే ఓటర్లు విలక్షణ తీర్పును ఇచ్చారు. ఎవరికీ పూర్తిస్థాయి మెజార్టీ ఇవ్వకపోవడంతో మళ్లీ సంకీర్ణ సర్కార్ అనివార్యమైంది. దీంతో అసలు చర్చ ఇప్పుడే ప్రారంభమైంది. ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సంతగి అటుంచితే ఎన్డీయే కూటమి మొత్తానికి కలిపి 290లో సీట్లు ఉండగా అదే సమయంలో ఇండియా కూటమి 230లో సీట్ల ఉన్నాయి. కాగా కొత్త కేంద్రం ప్రభుత్వాన్ని ఏర్పాటకు మాజికల్ ఫిగర్ సీట్ల సంఖ్య 272. ఇప్పుడు ఏ స్వతంత్ర జాతీయ పార్టీ కూడా అన్ని స్థానాలకు గెలవనందున్న సంకిర్ణ ప్రభుత్వంమే అనివార్యం. ఈ సంగతి ఇలా ఉంచితే దేశానికి తదుపరి ప్రధాని ఎవరనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పదేళ్లు అప్రతీహతంగా దేశాన్ని ఏలిన నరేంద్ర మోదీ ఇప్పుడు మరోసారి ఆ పదవిని అధిరోహిస్తారా.. లేదా.. అనేది సందేహాత్మకంగా మారింది. అవును.. బీజేపీకి మేజిక్ ఫిగర్ సీట్లు రాకపోవడం, ఎన్డీయే కూటమిలో రెండు, మూడు పార్టీల భాగస్వామ్యం కీరోల్ కావడం వారు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని ఆమోదిస్తారా అనే సందేహాలు రాజకీయ నిపుణులలోనే కాక దేశ ప్రజలలో కూడా వ్యక్తమవతుండటంతో ఈ ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఈ కూటమిలో ఇప్పుడు నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ, చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కీలక పాత్ర పోషించనున్నాయి. ఎందుకంటే బీజేపీ సింగిల్‌గా 242 సీట్లలో మాత్రమే మెజార్టీ సాధించింది. అంటే ఈ పార్టీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడాలంటే ఇంకా 30 సీట్లు కావాల్సి (ప్రభుత్వ ఏర్పాటుకు మేజిక్ ఫిగర్ 272) ఉంటుంది. ఇందులో టీడీపీకి 16 సీట్లు, జేడీయూ 12 సీట్లలో గెలుపొందాయి. ఈ రెండూ పార్టీలకు కలిపి 28 సీట్లు ఉన్నాయి. 292లో ఈ రెండు పార్టీలవే 28 స్థానాలు పోతే మిగిలిన 264 సీట్లు ఎన్డీయేకి ఉంటాయి. అంటే మేజిక్ ఫిగర్‌కు 8 సీట్లు తక్కువ అనమాట. అందుకే ఈ రెండు పార్టీలు ఇప్పుడు ఎన్డీయే కూటమిలో కీరోల్ పోషించనున్నాయి. అంతేకాకుండా ఎన్డీయేలోని మరికొన్ని చిన్నా చితకా పార్టీలు కూడా మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అభ్యంతరం తెలిపే అవకాశం ఉంది. వాస్తవానికి ఎన్డీయే కూటమిలోని చాలా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అంతర్గతంగా తీవ్ర అసంతృప్తితో ఉంటూ వస్తున్నాయి. కానీ, ప్రజల్లో ఉన్న పాపులారిటీ కారణంగా ఆ అసంతృప్తిని బయటకు చెప్పలేకపోవడం, అధికారాన్ని వదులుకోవడం ఇష్టం లేని కారణంగానూ వెల్లడించలేదు. కానీ, ఇప్పుడు పరిస్థితి అలా లేదు. బీజేపీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటవ్వాలంటే కూటమిలో ప్రతి పార్టీ కీలకమే. అందుకే వారు చెప్పినట్లు బీజేపీ వినాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులను చూస్తుంటే మాత్రం ఈసారి మోదీ నాయకత్వాన్ని తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. కూటమిలోని ఆయా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా ప్రధాని పదవిపై ఎప్పటి నుంచో కన్నేసిన జేడీయూ నేత నితీష్ కుమార్ ఈ విషయంలో ముందుంటారనే టాక్ నడుస్తోంది. అయనే కాదు మిగతా పార్టీలు కూడా మోదీకి బదులుగా మరొకరి పేరును ప్రతిపాదించాలని కోరే ఛాన్స్ ఉంది. ఈ కారణంగానే ఇప్పుడు దేశ తదుపరి ప్రధాని ఎవరు అనే డిస్కషన్ బలంగా వినిపిస్తోంది. మరి దొరికిన అవకాశాన్ని వినియోగించుకుని ఎన్డీయే కూటమిలోని మోదీ వ్యతిరేకులంతా ఏకమవుతారా. లేక ఎలాగైతేనేం తమ ప్రభుత్వం ఏర్పడితే చాలు అని మోదీకే జై కొడతారా. అనేది ఇంట్రస్టింగ్‌గా మారింది. ఈ వ్యవహారం తేలాలంటే ఒకటి రెండ్రోజులు ఎదురు చూడాల్సిందే.

# లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ బీజేపీ మధ్య టైట్ ఫైట్

**మొదటి పేజీ తరువాయి**

ఏంటంటే విపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎక్కడా ప్రభావం చూపకపోవడం, ఒక్క స్థానం కూడా కైవసం చేసుకోలేకపోయింది. గులాబీ శ్రేణులను తీవ్రనిరాశలోకి నెట్టేసింది. తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ మొత్తం 8 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసింది. అందులో పెద్దపల్లి, జహీరాబాద్, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, భువనగిరి, నల్గొండ, నాగర్‌కర్నూలులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. ఇక తెలంగాణలో కాషాయం పార్టీ గతంలో కన్నా మెరుగైన స్థానాలను చేజిక్కించుకుంది. 2019లో కేవలం నాలుగు ఎంపీ స్థానాలు గెలుచుకున్న బీజేపీ, ఈసారి 8 స్థానాలను కైవసం చేసుకుంది. కరీంనగర్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, చేవెళ్ల, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్‌లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. తెలంగాణ పార్లమెంట్ స్థానాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ సాధించాలన్న ప్రయత్నాలను మోదీ వేవ్‌తో కమలం పార్టీ దెబ్బకొట్టింది. అనూహ్యంగా సీట్ల సంఖ్యను పెంచుకుంది బీజేపీ. గతంలో జంటనగరాలు, రంగారెడ్డిజిల్లాలో సికింద్రాబాద్ ఎంపీ స్థానాన్ని మాత్రమే గెలుచుకున్న బీజేపీ ఈసారి సికింద్రాబాద్‌తో పాటు మల్కాజ్‌గిరి, చేవెళ్ల స్థానాలను సైతం కైవసం చేసుకుంది. ఇక హైదరాబాద్‌లో గట్టి అభ్యర్థిని బరిలో నిలిపిన ఎప్పటిలానే ఎంఐఎం తన పట్టు నిలుపుకుంది. కాగా, తెలంగాణలోని పార్లమెంట్ స్థానాల ఫలితాలను చూస్తే కాంగ్రెస్‌కు 40.5%, బీజేపీకి 34.5%, బీఆర్ఎస్‌కు 17.4% ఓట్ల శాతం దక్కినట్లు విశ్లేషకులు అంచనా వేశారు.

**స్థానాలు, గెలుపొందినవారి వివరాలు**

- ఆదిలాబాద్‌లో బీజేపీ అభ్యర్థి గోడం నగేష్ 78వేలకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

లి నల్గొండలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి 5.51లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు.

- ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి 4.56లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు.
- వరంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2.02లక్షల ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందారు.
- మహబూబాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ 3.24లక్షల మెజార్టీతో విజయకేతనం ఎగురవేశారు.
- జహీరాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ 45వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.
- భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డి 1.95లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు.
- నాగర్‌కర్నూలులో కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి 85వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు.
- నిజామాబాద్‌లో బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ 1, 27, 769 ఓట్లతో మెజార్టీ విజయం సాధించారు.
- కరీంనగర్ లోక్‌సభ సీటు నుంచి బీజేపీ నేత బండి సంజయ్ 2.12లక్షలకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందారు.
- పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1.31లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు.
- హైదరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి మాధవీలతపై 2,97,031 ఓట్ల తేడాతో అసదుద్దీన్ ఓవైసీ ఘనవిజయం సాధించారు.
- మెదక్ జిల్లాలో కాషాయ జెండా ఎగిరింది. రఘునందన్ రావు సమీప అభ్యర్థిపై అద్భుత విజయం సాధించారు.
- మహబూబ్‌నగర్ జిల్లాలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ సుమారు 3 వేల మెజార్టీతో విజయం సాధించారు.
- చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి లక్షా 50 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.
- మల్కాజిగిరి నియోజకవర్గంలో ఈటెల రాజేందర్ విజయకేతనం ఎగురవేశారు.

# జూన్ 4న విడుదలైన నీట్ యూజీ ఫలితాలు స్కోర్ కార్డులను సైతం చెక్ చేయనుకోవచ్చు




న్యూ ఢిల్లీ, జూన్ 4 (తీన్మార్ న్యూస్): వైద్య విద్యకు సంబంధించిన అండర్ గ్రాడ్యుయేట్స్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే నీట్ యూజీ 2024 ఫలితాలను జూన్ 4, 2024న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల కోసం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ కు హాజరైన అభ్యర్థులందరూ న్ టీఏ నీట్ అధికారిక వెబ్ సైట్ exams.nta.ac.in/NEET ద్వారా స్కోర్ కార్డులను చెక్ చేసుకోవచ్చు. ఎన్టీఏ నీట్ యూజీ ఫలితాలను కూడా neet.ntaonline.in తెలుసుకోవచ్చు.

**స్కోర్ కార్డ్ డౌన్ లోడ్ చేసుకోవడానికి**

నీట్ యూజీ 2024 స్కోర్లను చెక్ చేసుకోవడానికి అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ అవసరం. ప్రవేశ పరీక్షకు హాజరైన అభ్యర్థులు స్కోర్ కార్డులను చెక్ చేసుకుని డౌన్ లోడ్ చేసుకోవడానికి కింది స్టెప్స్ ఫాలో కావాలి.ఎన్టీఏ అధికారిక వెబ్ సైట్ exams.nta.ac.in/NEET ను సందర్శించండి. హెూమ్ పేజీలో అందుబాటులో ఉన్న నీట్ యూజీ రిజల్ట్ 2024 లింక్ పై క్లిక్ చేయండి.

లాగిన్ వివరాలు ఎంటర్ చేసి సబ్మిట్ పై క్లిక్ చేయాలి. మీ ఫలితం స్క్రీన్ పై కనిపిస్తుంది రిజల్ట్ చెక్ చేసుకుని పేజీని డౌన్ లోడ్ చేసుకోండి. తదుపరి అవసరాల కోసం దాని హార్డ్ కాపీని భద్రపర్చుకోండి. ఈ ఏడాది నీట్ యూజీ ప్రవేశ పరీక్షను 2024 మే 5న దేశవిదేశాల్లో నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు ఒకే షిఫ్టులో పరీక్ష నిర్వహించారు. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్ (యూజీ)–2024ను 14 నగరాలతో సహా దేశవ్యాప్తంగా 557 నగరాల్లోని వివిధ కేంద్రాల్లో 24 లక్షల మందికి పైగా అభ్యర్థులు రాశారు. నీట్ యూజీ 2024 ప్రొవిజనల్ ఆన్సర్ కీని మే 29న విడుదల చేయగా, 2024 జూన్ 1న అభ్యంతరాల విండోను మూసివేశారు. తుది ఆన్సర్ కీని 2024 జూన్ 3న విడుదల చేశారు. మరిన్ని వివరాలకు అభ్యర్థులు ఎన్టీఏ నీట్ అధికారిక వెబ్ సైట్ ను చూడవచ్చు.

# జూన్ 12న విడుదల కానున్న టెట్ ఫలితాలు




హైదరాబాద్, జూన్ 4 (తీన్మార్ న్యూస్): తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024)కు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ కీ విడుదలైంది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు టెట్ ఆన్సర్ కీ కోసం సంబంధిత వెబ్ సైటులో చూడవచ్చు. కాగా తెలంగాణ టెట్ పరీక్షలు మే 20న ప్రారంభంకాగా జూన్ 2 వరకు కొనసాగాయి. పరీక్షలు ముగిసిన ఆ మరుసటి రోజే ప్రిలిమినరీ ఆన్సర్ కీతోపాటు రెస్పాన్స్ షీట్స్‌ను కూడా విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. పేపర్ల వారీగా ఆన్సర్ కీలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రిలిమినరీ ఆన్సర్ కీపై అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం కల్పించారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఆన్సర్ కీ రూపొందించి, ఫైనల్ ఆన్సర్ కీతోపాటు ఫలితాలను కూడా విడుదల చేయనున్నారు. కాగా ఈసారి జరిగిన టెట్ పరీక్షల్లో పేపర్–1కు 99,958 మంది దరఖాస్తు చేసుకోగా 86.03 శాతం మంది హాజరయ్యారు. ఇక పేపర్–2కి 1,86,423 మంది దరఖాస్తులు చేసుకోగా వారిలో 82.58 శాతం మంది హాజరయ్యారు. టెట్ ఫలితాలు జూన్ 12న విడుదల కానున్నాయి. టెట్ పరీక్షకు తెలుగు రాష్ట్రాల్లో యమ డిమాండ్ ఉంటుందనే సంగతి తెలిసిందే. డీఎస్సీ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. అలాగే ప్రభుత్వ టీచర్ పోస్టుల నియామకాలకు నిర్వహించే టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు టెట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించవల్సి ఉంటుంది. అందువల్లనే బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు ప్రతీసారి టెట్ పరీక్షలో అధిక స్కోర్ సాధించేందుకు అధిక సంఖ్యలో పోటీపడుతుంటారు.

# ప్రధానిగా ప్రమాణ స్వీకారానికి ఖరారైన ముహూర్తం

**రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న ప్రమాణ స్వీకార వేడుక**

**సంయుక్తంగా ఏర్పాట్లలో ఢిల్లీ పోలీసులు, భద్రతా సంస్థలు**

న్యూ ఢిల్లీ, జూన్ 04 (తీన్మార్ న్యూస్): సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి ఫలితాలు మొత్తం మంగళవారం సాయంత్రానికి తేలిపోయాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు కొత్త ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసే వారి కోసం ముహూర్తాన్ని ఖరారు చేశారు. జూన్ 9 లేదా 10వ తేదీన కొత్త ప్రధాని బాధ్యతలు స్వీకరిస్తారు. ఇందు కోసం ఢిల్లీ పోలీసులు, భద్రతా సంస్థలు సంయుక్తంగా భద్రతా ఏర్పాట్లను చేస్తున్నాయని అక్కడి అధికారులు వెల్లడించారు. కొత్త ప్రధాని ప్రమాణ స్వీకారాన్ని పెద్ద ఎత్తున జరికపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ వేడుక జరగాల్సి ఉంది. అయితే ఈ వేడుకకు పది వేల మది హాజరవుతారని అధికారులు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా వేదికను మార్చాల్సి రావచ్చా అన్న కోణంలోనూ ఆలోచిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార వేడుకకు 12 మంది విదేశీ ప్రముఖులు సహా మొత్తం పది వేల మంది హాజరు అవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు.

# లోక్ సభ ఎన్నికల కోడ్ లో పట్టుబడ్డ సొమ్ము 200కోట్లు

**మొదటి పేజీ తరువాయి**

విలువైన నగదు, లిక్కర్, బంగారాభరణాలు, నార్కొటిక్ డ్రగ్స్ సీజ్ చేసినట్లు తెలంగాణ ఎన్నికల అధికారులు విడుదల చేసిన మీడియా నివేదికలో వెల్లడించారు. వీటిని మార్చి 16 నుంచి జూన్ 3వ తేదీ మధ్యలో పోలీసులు సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల కోడ్ జూన్ 6వ తేదీ వరకు అమల్లో ఉండనుంది. రూ. 99.16 కోట్ల నగదు, రూ. 11.48 కోట్ల విలువ చేసే మద్యం, రూ. 14.52 కోట్ల విలువైన నార్కోటిక్ డ్రగ్స్, రూ. 63.19 కోట్ల విలువ చేసే ఆభరణాలు, రూ. 11.91 కోట్ల విలువ చేసే ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు ప్రెస్ నోట్‌లో పేర్కొన్నారు. మొత్తంగా 2024 లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.200 కోట్ల 27 లక్షల 60 వేల విలువైన తాయిళాలు పట్టుబడ్డాయి. వీటిల్లో ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ అధికారులు రూ.50.73 కోట్లు సీజ్ చేయగా.. రాష్ట్ర పోలీసులు రూ.149.54 కోట్లు సీజ్ చేశారు. అలాగే 7,272 అక్రమ ఆయుధాలు, 20 లైసెన్స్ ఉన్న ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా 2019 ఎన్నికల్లో కేవలం 46.3 కోట్ల విలువ చేసే నగదు, బంగారు ఆభరణాలు, మద్యం పోలీసులు సీజ్ చేయగా.. ఈ ఏడాది ఎన్నికల్లో దాదాపు మూడింతలు పెరిగింది. పొలిటికల్ లీడర్లు ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు రాబట్టడానికి కాసులు రాల్చడం, మద్యం ఏరులై పారేలా చేయడం షరా మామూలే. అయితే ఈసారి అదికాస్త శృతి మించిందనే చెప్పాలి. ఇకపోతే మంగళవారం (జూన్ 4) ఓట్ల లెక్కింపు చేపట్టనున్న సంగతి తెలిసిందే. రేపు సాయంత్రానికి నేతల తలరాతలు మార్చే ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

# ఎగ్జిట్ పోల్స్ అంచనాలను అందుకున్న ఆపరేషన్ చాణక్య

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణలో సర్వేలో భాగంగా ఇచ్చిన లేదా ప్రకరించిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలలో కచ్చితత్వం అనేది 99 శాతానికి నిలిచింది. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు ఇటీవల ఎన్నికలు జరిగాయి. ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ హెూరాహెూరీ ప్రచారాలు నిర్వహిస్తూ, ప్రత్యేక ప్రణాళికలతో తలపడ్డాయి. ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుందని ఈ సర్వే సంస్థ ముందే అంచనా వేసింది. కాంగ్రెస్ 8 స్థానాలు, బీజేపీ 7, బీఆర్ఎస్ 1, ఎంఐఎం 1 కైవసం చేసుకుంటుందని ఆపరేషన్ చాణక్య సంస్థ ప్రకటించింది. కాగా మంగళవారం ఫలితాలలో కాంగ్రెస్ 8 స్థానాలు, బీజేపీ 8, బీఆర్ఎస్ 0, ఎంఐఎం 1 సీట్లు కైవసం అయ్యాయి. బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు మెదక్ నుండి, అంచనా వేసినప్పటికి ఫలించలేదు. ఆపరేషన్ చాణక్య సంస్థ అధినేత దాత్తాత్రేయ రాజేందర్ మంగళవారం ఫలితాల అనంతరం తీన్మార్ తెలుగు దినపత్రిక ప్రతినిధితో సమాచారం వెల్లడిస్తూ సంస్థ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల ముందస్తు అంచనా ఫలితాల సర్వే కచ్చితత్వానికి కృషి చేస్తూ చేపట్టామని వెల్లడించారు. ఓ స్థానంలో గట్టి పోటీ కూడా ఉండనున్నట్లు ముందే ప్రకటించామని వారు అన్నారు. అయినప్పటికీ సంస్థ ఉద్దేశ్యంలో సర్వే 100 శాతం ఫలించ్చిందని.. కానీ లెక్కల్లో 99 శాతంగా పరిగనిస్తున్నామని నిజాయితీగా తీన్మార్ తెలుగు దినపత్రిక ప్రతినిధికి ప్రత్యేక కార్యక్రమం ద్వారా రాజేందర్ వెల్లడించారు.

# ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు పూనుకున్న సర్కార్

**మొదటి పేజీ తరువాయి**

నిర్ణయించింది. 2024–2025 విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో, వచ్చే ఏడాది నుంచి ఫీజులను కంట్రోల్ చేసే యోచనలో ఉంది. దీనికి అనుగుణంగా డిసెంబర్‌లోనే చట్టం తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తోంది. విద్యారంగ సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో ప్రభుత్వం కేబినేట్ సబ్ కమిటీ వేసింది. రాష్ట్రస్థాయిలోనే దాన్ని మానిటరింగ్ చేసేలా వ్యవస్థనూ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 11 వేల కార్పొరేట్, ప్రైవేటు స్కూళ్లు ఉండగా వాటిలో 30 లక్షలకుపైగా స్టూడెంట్లు చదువుకుంటున్నారు. గత బీఆర్ఎస్ సర్కారు కూడా ఓయూ మాజీ వీసీ ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో ఓ కమిటీ వేసింది. ఆ కమిటీ రిపోర్టు కూడా ఇచ్చింది. ఈ రిపోర్టుపై నాటి కేబినేట్ సబ్ కమిటీ పలుమార్లు చర్చించినా ఫీజుల నియంత్రణ చట్టం కార్యరూపం దాల్చలేదు. కనీసం ఆర్డినెన్స్ కూడా తీసుకురాలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ సర్కారు ఫీజుల నియంత్రణను సీరియస్ గా తీసుకుంది. ఈ విద్యాసంవత్సరం నుంచే ఫీజులను కంట్రోల్ చేయాలని భావించినా, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అది సాధ్యంకాలేదు. మరోపక్క ప్రైవేటు విద్యాసంస్థలు డిసెంబర్‌లోనే ప్రారంభమవుతున్నాయి.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# వాతావరణ సంక్షోభం

వాతావరణ మార్పు, పర్యావరణ పరిరక్షణ కోసం భారతదేశం స్పష్టమైన రోడ్ మ్యాప్‌తో 21వ శతాబ్దిలోకి పయనిస్తోంది' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) సందర్భంగా ఇచ్చిన సందేశంలో తెలిపారు. 'నేడు భారత దేశం పర్యావరణం, ఆర్థిక వ్యవస్థల మధ్య సంపూర్ణ సంతులనం ఏ విధంగా సాధించాలో అన్న విషయంలో ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచింది' అంటూ గత డిసెంబర్‌లో కాప్ సదస్సులో ప్రసంగిస్తూ చెప్పారు. ఈ విధంగా జాతీయ, అంతర్జాతీయ వేదికల నుండి మన ప్రధాని పర్యావరణ కార్యాచరణలో భారత్ పాత్ర గురించి ఎన్నో గంభీరమైన ప్రసంగాలు చేస్తూ వచ్చారు. అయితే, 2022 ప్రపంచ పర్యావరణ పనితీరు సూచికలో 180 దేశాలలో 180వ స్థానంలో ఉన్నామంటే ఎటువంటి దుర్బలమైన పరిస్థితుల్లో ఉన్నామో అర్థం అవుతుంది. ఆయన ప్రసంగాలలో నెలకొన్న గాంభీర్యం బడ్జెట్ కేటాయింపులలో, కార్యాచరణలో కనిపించకపోవడమే అందుకు ప్రధాన కారణమని గమనించాలి. చరిత్రలో ఎరుగని భారీ ఉష్ణోగ్రతలను ఢిల్లీ, నాగపూర్ వంటి నగరాలు ప్రస్తుతం చవిచూస్తున్నాయి. పర్వతాలలో అతి పిన్న వయస్సుగల హిమాలయ పర్వతాలు విచ్చలవిడి అభివృద్ధి నమూనాల కారణంగా గతించిపోతున్నాయి. సిక్కిం, ఉత్తరాఖండ్‌లలో సంభవిస్తున్న భారీ వర్షాలతో పలు ప్రాంతాలు కొట్టుకుపోవడం గమనిస్తుంటే పర్యావరణంపై ఎటువంటి విష ప్రభావం చూపుతుందో అర్థం అవుతుంది. పర్యాటక రంగానికి ప్రాధాన్యత పేరుతో హిమాలయాల విధ్వంసానికి పూనుకొంటున్నామనే ఆందోళన కలుగుతుంది. మరోవంక సులభతర వ్యాపారంలో భారత దేశం 2014లో 142వ రాంక్‌లో ఉంటే, ప్రపంచ బ్యాంకు ఈ రాంక్‌లు ఇవ్వడం ఆపివేసిన 2019లో 63వ రాంక్‌కు చేరుకున్నాము. కానీ పర్యావరణంలో మాత్రం 2012లో 125వ రాంక్ లో ఉంటే 2022 నాటికి 180వ రాంక్‌కు దిగజారిపోయాము. తాజాగా పర్యావరణ పత్రిక డౌన్‌తో ఎర్త్‌తో కలిసి సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్ఇ)విడుదల చేసిన వార్షిక గణాంకాలు సైతం పర్యావరణ విధ్వంసం ఫలితంగా ఎంతగా దిగజారిపోతున్నామో వెల్లడి చేస్తున్నాయి. మరో వారం రోజులలో దేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్న సమయంలో కఠిన వాస్తవాలతో కూడిన ఈ గణాంకాలు వారికి ఓ విధంగా కనువిప్పు కాగలవని ఆశిద్దాము. ఈ నివేదిక వెల్లడించిన గణాంకాలు భయంకరమైన చిత్రాన్ని చిత్రించాయి.కానీ అందులో ఒక అవకాశం దాపురించింది. ఈ నివేదిక కొత్త పాలన ప్రాధాన్యతలను వివరిస్తుంది. -ఈ రోజు మనం ఎదుర్కొంటున్న వాతావరణ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని మన అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాల్సిన రంగాలను సూచిస్తుంది' అని సిఎస్ఇ డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ తెలిపారు. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ లక్ష్యాలను చేరుకోవడానికి సంసిద్ధతకు సంబంధించి 166 దేశాలలో భారతదేశం 112వ స్థానంలో ఉంది. భారత దేశ పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి (హైడ్రోతో సహా) వాస్తవానికి 2022-23, 2023- 24 మధ్య 1.5% తగ్గింది. 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఉత్పత్తిపడిపోయింది. తలసరి ఆరోగ్య వ్యయం కూడా తగ్గుతోంది. 12 రాష్ట్రాలు జాతీయ సగటు కంటే దిగువన ఉన్నాయి. జాతీయ పంటల బీమా పథకం కింద బీమా చేయబడిన ప్రాంతం 2022- 23లో పథకం ప్రారంభించినప్పటితో పోలిస్తే 12 శాతం తగ్గింది. అనేక రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తక్కువ తలసరి ఆరోగ్య వ్యయం, అధిక సంక్రమించని వ్యాధుల సంభవం, పునరుత్పాదక శక్తి ఉత్పత్తి క్షీణించడం, సరిపోని పంట బీమా కవరేజీతో పోరాడుతున్నాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నట్లు డౌన్ టు ఎర్త్ మేనేజింగ్ ఎడిటర్ రిచర్డ్ మహాపాత్ర తెలిపారు. 26 రాష్ట్రాలు/ యుటిలలో మొత్తం మరణాలలో 50% నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్. ఢిల్లీ, గోవా, కేరళ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, తెలంగాణ, దేశంలోని ఈశాన్య ప్రాంతాల్లోని చాలా రాష్ట్రాలు ఉన్నాయి. 23 రాష్ట్రాలు / యుటిలు గ్రామీణ గృహాలలో 100 శాతం కుళాయి నీటి కనెక్షన్‌లను సాధించలేదు. పశ్చిమ బెంగాల్ వెనుకబడిన రాష్ట్రాలలో ఒకటిగా అవతరించింది. తొమ్మిది రాష్ట్రాలు/ యుటిలలో వాయు కాలుష్య స్థాయిలు చాలా ఎక్కువగా ఉన్నా యి. నిర్దుష్టమైన ప్రణాళిక లేకుండా విశృంఖలంగా జాతీయ రహదారుల విస్తరణ చేపడుతూ ఉండడంతో వ్యవసాయ భూములు తగ్గిపోతున్నాయి. ఎప్పుడూ నాలుగేళ్లకు సరిపడే ఆహార ధాన్యాలు నిల్వఉండే దేశంలో ఇప్పుడు ఒక ఏడాది పంటల ఉత్పత్తి తగ్గితే ఆహార కొరతే అనే భయం వెంటాడుతున్నది. దేశం ఆహార భద్రత ప్రశ్నార్ధకంగా మారే ఆందోళన వ్యక్తం అవుతుంది. తలసరి విద్యుత్ లభ్యత పరంగా, 16 రాష్ట్రాలు/ యుటిలు జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కేరళ, జార?ండ్, అసోం, బీహార్ వంటి పెద్ద రాష్ట్రాలు ఈ జాబితాలో ఉన్నాయి. 2023లో భారతదేశం అత్యంత వేడి వాతావరణం చూసింది. దేశంలోని 36 రాస్త్రాలు/ యుటిలు ఉంటే 26 రాష్ట్రాలలోని 102 వాతావరణ స్టేషన్లు రికార్డ్ బ్రేకింగ్ ఉష్ణోగ్రతలను చూశాయి. అదే సమయంలో 23 రాష్ట్రాలు/ యుటిలలో 69 వాతావరణ స్టేషన్లు రికార్డు స్థాయిలో వర్షపాతాన్ని నమోదు చేశాయి. జనవరి 1 నుండి డిసెంబర్ 31, 2023 మధ్య, భారత దేశం 365 రోజులలో 318 రోజులలో తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొందని నివేదిక పేర్కొంది. ఈ సంఘటనలు 3,287 మంది ప్రాణాలను బలిగొన్నాయి. 2.2 మిలియన్ హెక్టార్ల పంట విస్తీర్ణాన్ని నాశనం చేశాయి. 2023 మొదటి మూడు నెలల్లో, మెరుపులు, తుఫానులు అత్యంత తరచుగా సంభవించే తీవ్రమైన వాతావరణ సంఘటనలుగా ఉన్నాయి. ప్రపంచంలో అత్యంత విపత్తు ప్రభావ దేశాలలో భారతదేశం 20వ దేశంగా ఉన్నట్లు ఈ నివేదిక పరిశోధకురాలలో ఒకరైన కిరణ్ పాండే తెలిపారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల పరంగా, భారత దేశపు వాటా 1994 నుండి 2019 మధ్య 115 శాతం పెరిగిందని తెలిపారు. 2019 లో దేశం 2,647 మిలియన్ టన్నుల కార్బన్‌డయాక్సైడ్‌ను విడుదల చేసింది.

ఇంధన పరిశ్రమ అతిపెద్ద ఉద్గారిణి. 2019లో మొత్తం జాతీయ కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాల్లో 76% వాటాను కలిగి ఉంది. నీటి కొరత, నీటి కాలుష్యం, నగరాల్లో వాయు కాలుష్యం, క్షీణిస్తున్న ప్రజా రవాణా మొదలైనవి పర్యావరణ సమతుల్యం భారత దేశం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలు.

# పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచిన పోరిక బలరాం నాయక్ కు శుభాకాంక్షల వెల్లువ



**కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు**

**చింత నిప్పుల బిక్షపతి కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు**

ములుగు, జూన్ 04 (తీన్మార్ న్యూస్): ములుగు పట్టణ కేంద్రం నుండి సుమారు 2000 పైచిలుకు మెజార్టీని ఇచ్చిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు ఓటర్ మహాశయులకు పేరుపేరునా ధన్యవాదములు 13-05-2024 న తెలంగాణ రాష్ట్రంలో మరియు మహబూబాద్ లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు ఎన్నికలలో కష్టపడి పని చేసిన ములుగు పట్టణ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఓటర్ మహాశయులకు పేరుపేరునా శిరస్సు వహించి పాదాభివందనం చేస్తున్నానని చింత నిప్పుల బిక్షపతి కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు తెలియచేశారు.

# నేరేడుచర్లలో కూటమి విజయోత్సవం

నేరేడుచర్ల, జూన్ 4 (తీన్మార్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం పట్ల నేరేడుచర్లలో తెలుగుదేశం పార్టీ, జనసేన, చంద్రబాబు అభిమానుల ఆధ్వర్యంలో విజయోత్సవాన్ని జరుపుకున్నారు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, పాల్వాయి రమేష్ జనసేన నియోజకవర్గం కన్వీనర్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి వద్ద బాణసంచా పేల్చి అనంతరం బాణసంచాతో మేళ తాళాలతో డబ్బు చప్పుడులతో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ జెండాలు చేతబుని వీధి వీధినా భారీ ఊరేగింపు నిర్వహించారు. మతాబులు కాలుస్తూ అనంతరం కేక్ కట్ చేశారు, తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు పొనుగోటి జంగరావు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు



కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉత్కంఠ భరితంగా పార్లమెంటు ఎన్నికల ఫలితాలు

**వరంగల్, మహబూబాబాద్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం**

వరంగల్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు హొరా హొరీగా జరిగినప్పటికీ ఫలితాలు మాత్రం వన్ సైడ్ అయ్యాయి. కౌంటింగ్ ప్రారంభం నుండి చివరి వరకు కాంగ్రెస్ అభ్యర్థులు రౌండ్ రౌండ్ కు మెజార్టీని కొనసాగించారు. వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. రెండు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అనుకున్న ఎవ్వరు ఊహించని స్థాయిలో మెజార్టీ రావడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. 20 రోజుల ఉత్కంఠకు తెరపడింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ హవా ముందు బిజేపి వాడిపోగా.. కారు కదలలేక పోయింది. వరంగల్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ తో ప్రారంభమైన మెజార్టీ ప్రతి రౌండ్ కు మెజార్టీ పెరుగుతూ చివరి రౌండ్ వరకు కొనసాగింది. వరంగల్ పార్లమెంటు లో బిజేపి రెండవ స్థానానికి నిలవగా, బీ అర్ ఎస్ మూడవ స్థానానికి పరిమితమైంది. మహబూబాబాద్ లో బీ అర్ ఎస్ రెండవ స్థానంలో ఉండగా బిజేపి మూడవ స్థానానికి వెళ్ళింది. గెలుపు పై ధీమాతో ఉన్న కడియం



కావ్య కౌంటింగ్ సెంటర్ కు ఆలస్యంగా వచ్చింది. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లో ప్రధానంగా కాంగ్రెస్, బీఅర్ఎస్, బీజేపీ అభ్యర్థులు పోటీ పడ్డారు. ఇక్కడ కాంగ్రెస్, బీఅర్ఎస్ మధ్య ద్విముఖ పోరు ఉంటుందని అనుకున్న కాంగ్రెస్ విజయం ఖాయమనుకున్నారు. కానీ ఈ రోజు ఫలితాల్లో పెద్ద సంఖ్యలో మెజార్టీ వస్తుందని ఎవరు ఊహించలేదు. ఎవరు గెలిచినా లక్ష లోపు మెజార్టీతో గెలుస్తారు అనుకున్నారు. కానీ అంచనాలకు మించి 3 లక్షల 49 వేల 165 మెజార్టీ తో సమీప బీ అర్ ఎస్ అభ్యర్థి మాలోతు కవిత పై కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పవచ్చు.

# రఘు రామిరెడ్డి ఎం.పిగా గెలుపుపై సిపిఐ శ్రేణులు శుభాకాంక్షలు

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 04 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ, సిపిఎం, టీజేఎస్ బలపర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘు రామిరెడ్డి 4 లక్షల పైచిలుకు మెజారిటీతో గెలిపించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓటర్ మహాశయులకు ధాన్యవాదాలు తెలిపినారు. జిల్లా వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్.కె. సబీర్ పాషా ఆధ్వర్యంలో భారీగా ఎన్నికల ప్రచారం నిర్వహించి రామసహయం గెలుపుకు కృషి చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ సిపిఐ కౌన్సిల్ సభ్యులు మాచర్ల శ్రీనివాస్, మొహ్మద్ యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పోలోజు సత్యనారాయణ చారి, గడ్డం



నాగేష్, నేరేళ్ల రమేష్, అబ్దుల్ అజీజ్, కందుకూరి ఈశ్వర్, రుపేష్, నాయకులు, కార్యకర్తలు ఎం.పి రామసహయం రఘురామి రెడ్డికు శుభకాంక్షలు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా సంబరాలు

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, జూన్ 04(తీన్మార్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా డికె ఆరుణమ్మ విజయం పట్ల బిజ్వార్ లో భాజపా సంబరాలు చేసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలలో పాలమూరు నుంచి భాజపా అభ్యర్థి డీకే అరుణ విజయం సాధించడం పట్ల మండల పరిధిలోని నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో స్థానిక వివేకానంద చౌరస్తాలో భాజపా నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి ఒకరికొకరు స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాజపా నాయకులు ఎం.అశోక్, నేరడు గోమ్ రాఘవేందర్, పత్తి ఆంజనేయులు, కుక్కలి వెంకటప్ప మాట్లాడుతూ రానున్న కాలంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని,ప్రతి ఒక్కరికి కూడా కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందే విధంగా తాము కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం నరేష్, మహేష్ గౌడ్, హెచ్ నరసింహ, శివకుమార్, ఎస్ రమేష్, గున్నపొల్ల రఘు, నర్సప్ప, ప్రభాకర్, ఉప్పు తిరుపతి, సప్పటి చిన్న నరసింహ, అనిల్,





డి.రాము, ఉప్పు రమేష్, భీమేశ్వర్, లక్ష్మణ్, ఇమామ్ పాషా, బడే సాబ్, సప్పటి శివ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 144 సెక్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీ

**- జూన్ 05 ఉదయం 6గంటల వరకు కొనసాగనున్న ఆదేశాలు**

**- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగు, జూన్ 04 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు లో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ములుగు జిల్లా పరిదిలో శాంతి కాపాడటం కోసం మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలను నివారించడానికి, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు దృష్ట్యా 04.06.2024 ఉదయం 6 గంటల నుండి 05.06.2024 ఉదయం 6 గంటల వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఐదుగురు (5) కంటే ఎక్కువ మంది వ్యక్తుల సమావేశాన్ని నిషేధించడం జరిగిందని తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్న సమయంలో చట్టవిరుద్ధమైన సమావేశాలపై పూర్తి నిషేధం మరియు బహిరంగ సభల నిర్వహణపై నిషేధం ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.

# సురేష్ షెట్కార్ గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు



టేక్మాల్, జూన్ 04 (తీన్మార్ న్యూస్): జహీరాబాద్ పార్లమెంట్ పీఠంను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో ఆయా గ్రామాలలో పటాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. టేక్మాల్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ కి 4301 ఓట్ల మెజర్టీ వచ్చిందని తెలిపారు. ఈ విజయం తో ముందు ముందు వచ్చే ఎన్నికల్లో మరింత ఉత్సాహం తో ముందుకు వెళ్తామని ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు



కామారెడ్డి, జూన్ 04 (తీన్మార్ న్యూస్): కామారెడ్డి పట్టణంలో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో అడ్మిషన్లకు గాను ఈ సంవత్సరం ఎస్సెస్సీలో ఉత్తీర్ణులైన ముస్లిం, బౌద్ధ, క్రిస్టియన్, సిక్కు విద్యార్థులు, మైనారిటీ విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎండీ ఇంతియాజ్ అలీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు దేవునిపల్లిలో గల మైనారిటీ కళాశాలలో లేదా 89788 47884 సంప్రదించాలన్నారు.

# మూలమల్ల లో ఘనంగా విజయోత్సవ సంబరాలు



ఆత్మకూర్, జూన్ 04(తీన్మార్ న్యూస్): మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మ 5059 మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి పై మహబూబ్నగర్ ఎంపీగా గెలుపొందింది. ఈ సందర్భంగా మూలమల్ల గ్రామంలో గ్రామ బిజెపి నాయకుల మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు భగవంతు రెడ్డి, ఉదుట్ల అశోక్, మూలమల్ల గ్రామ బూత్ అధ్యక్షులు వల్లూరి రవి, సైక అంజి యువకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా విజయోత్సవ సంబరాలు బానసంచాలు కాలుస్తూ మిఠాయిలు పంచుకుంటూ అంబరానటి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 6న ధర్నాను విజయవంతం చేద్దాం



**– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు**

ఆత్మకూర్, జూన్ 04(తీన్మార్ న్యూస్): ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కరించాలని ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అవేలెన్సులు ఇవ్వాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని పనిముట్లకు రోజుకు 20 రూపాయలు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 ఇవ్వాలని, మెట్ల వ్యాచర్ల వ్యవస్థను పునరుద్ధించాలని, డిమాండ్ చేస్తూ జూన్ 6న జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే ధర్నా కార్యక్రమాన్ని ఉపాధి కూలీలు మెట్ల వాచర్లు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఒక్క సీటు రాని వ్యక్తి ప్రధాని అవుతాడట

**– ఎమ్మెల్యే మేఘ రెడ్డి**
**– బీఆర్ఎస్ సార్‌కు కర్రు కాల్చి వాత పెట్టిన తెలంగాణ ప్రజలు**
**– ఇక భవిష్యత్తులో బీఆర్ఎస్ కంటికి కనిపించకుండా పోతుంది**
**– దేశ్ కి నేత..... సోనియమ్మ కాళ్లు మొక్కినప్పుడు ఏమైంది మీ ఆత్మ గౌరవం**
**– వనపర్తి బీఆర్ఎస్ నాయకుడు తల ఎక్కడ పెట్టుకుంటాడు**
**– ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే నైతిక విజయం**
**– ఇంటి దొంగలు ... బీఆర్ఎస్ బయటి దొంగల భరతం పడతాం**
**– వనపర్తి ఎమ్మెల్యే పదవి ఎవడబ్బ సొత్తు ...మీకేమైనా రాసిచ్చారా**
**– గత అసెంబ్లీ ఎన్నికల్లో 86వేలు వస్తే... ఈ ఎన్నికల్లో 43వేల ఓట్లకే పరిమితమైన బీఆర్ఎస్**
**– అక్షింతల పార్టీ మాయమాటలకు తెలంగాణ, కర్ణాటక ప్రజలు మోసపోయారు**
**– రాహుల్ గాంధీ పాదయాత్రతో ఇంటి కూటమికి 233 ఎంపీ సీట్లు వచ్చాయి**
**– స్థానిక ఎన్నికల్లో బీజేపీ , బీఆర్ఎస్ లు కనుమరుగై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారు**
**– వనపర్తి విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి, జూన్ 04(తీన్మార్ న్యూస్): సారు కారు పదహారు... దేశ్ కి నేత తానే ప్రధాని అంటూ తెలంగాణ ను నట్టేట ముంచిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి ఒక్క ఎంపీ కూడా సీటు దక్కకుండా తీర్పు ఇచ్చారని, అలాంటి వ్యక్తి ప్రధాని అవుతానని బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా దేశం మొత్తం పర్యటించడం సిగ్గు చేటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వెలువడిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో నాగర్ కర్నూల్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తు సాయంత్రం రాజీవ్ చౌక్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో కలిసి విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో కంటికి కనిపించకుండా పోతుందని ఆయన అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నిరంజన్‌రెడ్డికి 86వేల ఓట్లు వస్తే, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ బలం సగానికి పడిపోయి 43వేలకే బీఆర్ఎస్ పార్టీ బలం పడిపోయిందని వనపర్తి బీఆర్ఎస్ నేత మీ తల ఎక్కడ పెట్టుకుంటారో చెప్పాలని ఆయన ఎద్దేవా చేశారు. కర్రు కాల్చి వాత పెడితే కారు తుక్కు తుక్కై స్క్రాప్ కు కూడా



పనికి రాకుండా పోయిందన్నారు. గత రెండు రోజుల క్రితం వెలువడిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే నైతిక విజయం అని, 1200 ఓట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఉంటే అందులో 684 ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాధించి నైతిక విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంటి దొంగల పని పట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని, ఎంపీ ఎన్నికల్లో వనపర్తి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి మెజార్టీ వస్తే మేఘారెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ప్రభుత్వంలో మంచి పేరు



వస్తుందన్న కుట్రతో కొంతమంది ఇంటి దొంగలు, బీఆర్ఎస్‌లో బయటి దొంగలు కలిసి పెద్ద ఎత్తున కుట్రలు పన్నినప్పటికీ వనపర్తి నియోజకవర్గంలో 5వేల ఓట్ల మెజార్టీని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. దేశ్ కి నేత అని చెప్పుకుంటున్న కేసీఆర్ మీ కుటుంబంతో కలిసి ఢిల్లీలో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఇంటికి వెళ్లి కాళ్లు పట్టుకున్నప్పుడు అసెంబ్లీలో సోనియా గాంధీ కృషి వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ప్రసంగించినప్పుడు మీ ఆత్మ గౌరవం ఎక్కడికెళ్లిందని వందల మంది విద్యార్థులు, యువత ఆత్మ బలిదానాలు చూసిన సోనియా గాంధీ తెలంగాణ ఆకాంక్షను గుర్తించి రాష్ట్రాన్ని ఇస్తే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సోనియా గాంధీని ఆహ్వానిస్తే బ్రిటన్ రాణితో సోనియమ్మను పోల్చుతావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వనపర్తి ఎమ్మెల్యే పదవి ఎవడబ్బ సొత్తు అని ఎన్నికల కురుక్షేత్రంలో పోటీ చేసి వనపర్తి ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా తాను ఎన్నికైతే నాపై విష ప్రచారం చేస్తారా అంటూ ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అక్షింతల పార్టీ కులం పేరు, మతం పేరుతో ఓటర్లను పార్లమెంట్ ఎన్నికల్లో మభ్యపెట్టిందని, కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో ప్రజలు అక్షింతల పార్టీ మాయమాటలకు మోసపోయా రని ఆయన అన్నారు. తెలంగాణ లో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు ఏమాత్రం ఓట్లు పడవని, కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు పదవులు వస్తాయని ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర అద్భుతమైన ఫలితాలను ఇచ్చిందని, దేశ ప్రజలకు నమ్మకం ఏర్పడి 233 ఎంపీ స్థానాలను ఇండియా కూటమికి కట్టబెట్టారని ఆయన అన్నారు. ఈ కర్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కౌన్సిలర్ వెంకటేష్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, కాంగ్రెస్ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్ బ్రహ్మయ్య చారి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయోత్సవ సంబరాలు



అమరచింత, జూన్ 04(తీన్మార్ న్యూస్): మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మ 5059 మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి పై మహబూబ్నగర్ ఎంపీగా గెలుపొందింది. ఈ సందర్భంగా అమరచింత మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో అంగరంగ వైభవంగా విజయోత్సవ సంబరాలు బానసంచాలు కాలుస్తూ మిఠాయిలు పంచుకుంటూ అంబరానటి సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో అమరచింత మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, మహిళ లీడర్లు, కార్యకర్తలు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ విజయంతో కంగనా

సిమ్లా, జూన్ 4: ప్రస్తుతం దేశవ్యాప్తంగా 2024 లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. హిమాచల్ ప్రదేశ్ మండి నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా రాజకీయ అరంగేట్రం చేసిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ఓట్ల లెక్కింపులో ముందజలో ఉన్నారు. ఎన్నికల కమిషన్ తాజా గణాంకాల ప్రకారం.. 70వేల ఓట్లతో కంగనా భారీ ఆధిక్యం సాధించారు. దాంతో 37 ఏళ్ల బాలీవుడ్ స్టార్ భారీ విజయం దిశగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా కంగనా మీడియాతో మాట్లాడుతూ.

. ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి విక్రమాదిత్య సింగ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పుడు మీరే బ్యాగ్‌లు సర్దుకుని బయలుదేరాలని విక్రమాదిత్యను ఆమె ఎద్దేవా చేశారు. మొదటినుంచే బాలీవుడ్ క్వీన్ తన విజయంపై ధీమాగా ఉన్నారు. ఇప్పుడు అన్నట్టుగానే ఈ ఎన్నికల్లో తన విజయాన్ని దాదాపుగా ఖాయం చేసుకున్నారు. ఎన్నికల ప్రచారం సమయంలో ప్రత్యర్థి విక్రమాధిత్య కంగానాను ఉద్దేశించి పలు విమర్శలు చేశారు. ఎన్నికల తర్వాత మండిని వదిలిపెట్టి ముంబైకి బ్యాగ్ సర్దుకునిఆమె బయల్దేరిపోతుందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను కంగనా తీవ్రంగా వ్యతిరేకించారు. "ఒక మహిళ గురించి ఇంత తక్కువ మాట్లాడటం వల్ల కలిగే పరిణామాలను వారు చవిచూడాల్సి వస్తుంది. ఎన్నికల ఫలితాల్లో ఆధిక్యంతో ఈరోజు స్పష్టమవుతోంది. కూతుళ్లకు జరిగిన అవమానాలను మండి పట్టించుకోలేదు"అని రనౌత్ అన్నారు. 2014, 2019లో అన్ని లోక్‌సభ స్థానాలను గెలుచుకున్న బీజేపీ.. మూడు ఎన్నికల ర్యాలీల తర్వాత అన్ని పార్లమెంటు స్థానాలను నిలుపుకుంది. అలాగే, ఆరు అసెంబ్లీ స్థానాల్లోనూ ప్రధాని నరేంద్ర మోదీ 'చరిష్మా'నే గెలిపించింది. అయితే, కాంగ్రెస్ తన బలమైన ఓటు బ్యాంకుపై కన్నేసింది. 2.5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌ను ఆ రాష్ట్ర సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖూ నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేసింది. ఏదిఏమైనప్పటికీ, ఈ మండి నియోజకవర్గంలో కంగనా రనౌత్ భారీ ఆధిక్యం సాధించడంతో బీజేపీ గెలుపు ఖాయమేనని స్పష్టమవుతోంది.

# పెద్దమందడి మండలం లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**– మల్లు రవి భారీ మెజారిటీ తో గెలిచినందుకు హర్షం వ్యక్తం**
**– చేసిన మాజీ జడ్పీటిసి కొమ్ము వెంకట స్వామి**



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 04(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, మంగళవారం వెలువడిన ఎంపీ పలితలో



నాగర్ కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి 91,866 మెజార్టీ తో విజయం సాధించిన సందర్భంగా మండల నాయకులు కార్యకర్తలు ప్రజలకు స్వీట్స్ పంచి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల మాజీ జెడ్పీటిసి కొమ్ము వెంకటస్వామి, పెద్దమందడి గ్రామ సర్పంచ్ వెంకటస్వామి, పెద్దమందడి ఉన్నత పాఠశాల టైలర్ రవి, పెద్దమందడి గ్రామం కో–ఆర్డినేటర్ రాఘవేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లయ్య, బాలస్వామి, వెంకటయ్య, నరేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బలంగా మారిన పోలీస్ శాఖ

హైదరాబాద్, జూన్ 4 : తెలంగాణ రాష్ట్ర పదేళ్ల పాలనలో పోలీస్ శాఖ పటిష్టమైంది. వేలాదిమంది నూతన సిబ్బంది నియామకంతో పాటు సరికొత్త టెక్నాలజీ వినియోగంలోకి తీసుకొచ్చింది. రాష్ట్ర పోలీసులు మహిళా భద్రతకు ప్రాధాన్యమిస్తూ ముందుకెళ్తున్నారు. మహిళా భద్రతా విభాగం షీ టీమ్స్ ఏర్పాటు సహా అనేక మార్కులు వచ్చాయి. అదేవిధంగా ప్రస్తుతం పెరుగుతున్న నేరాల్లో ఒకటైన సైబర్ క్రైమ్, డ్రగ్స్ పట్టుబడటానికి ప్రత్యేక విభాగాలు ఏర్పాటయ్యాయి.

హైదరాబాదుకు మణిహారంగా ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ తెలంగాణ పోలీస్ ప్రతిష్టను మరింత పెంచింది. పోలీస్ శాఖను బలోపేతం చేసేలా ఇప్పటికే 27,000 మంది నూతన సిబ్బంది నియామకం పూర్తి చేసింది. ఇటీవల నోటిఫికేషన్?లో భర్తీ అయిన 414 సివిల్ ఎస్సైలు, మరో 16,450 ఆరు పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తయి శిక్షణ కొనసాగుతోంది. ఈ నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తుండడంతో మహిళా పోలీసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. పోలీసు సంక్షేమంలో భాగంగా ట్రాఫిక్ పోలీసులకు 30శాతం రిస్క్ అలవెన్సన్ కూడా వస్తున్నాయి. తెలంగాణ ఏర్పడకముందు నెలకు రూ.12,000 ఉన్న హోంగార్డులకు జీతాలు ఇప్పుడు రూ.20 వేలకు పెరిగాయి. ఇంక్రిమెంట్ ప్రకటనతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 18,491 మంది హోంగార్డుల కుటుంబాలకు లబ్ధి చేకురుతోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్ బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12లో ఏర్పాటు చేసినటువంటి కమాండ్ కంట్రోల్ సెంటర్?ను రూ.600 కోట్లతో నిర్మించారు. ఇది మొత్తం 19 అంతస్తుల్లో ఏర్పాటు చేశారు. 2022 నుంచి ఈ భవనం అందుబాటులోకి వచ్చింది. పోలీసులు రోజువారీ విధుల్లో ఎక్కువగా టెక్నాలజీని ఉపయోగిస్తూనే ఉన్నారు. 56 రకాల సర్వీసులతో రాష్ట్రస్థాయిలో టీఎస్ కాప్ యాప్?ను తీసుకొచ్చింది. మరోవైపు మహిళా భద్రత కోసం తొలుత 2014 అక్టోబర్ 24న షీ టీమ్స్ ఏర్పాటు చేశారు. తర్వాత మహిళా భద్రత కోసం రాష్ట్రస్థాయిలో ఉమెన్ సేఫ్టీ ఏర్పాటు చేశారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను అరికట్టడానికి తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో, సైబర్ నేరాల నియంత్రణకు సైబర్ సెక్యూరిటీ బ్యూరోలను కూడా ఏర్పాటు చేశారు. ఇలా దశాబ్దకాలంలో పోలీస్ శాఖ ఎంతో పటిష్టంగా మారింది.

# రాజాపేట లో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

**– విక్టరీ చూపుతున్న పార్టీ శ్రేణులు**
**– స్వీట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**

రాజాపేట, జూన్ 04(తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంటు సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో విజయానికి కృషి చేసిన పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, జిల్లా రాష్ట్ర నియోజకవర్గ మండల గ్రామ నాయకులు



తదితరులు పాల్గొన్నారు. మాత్మ గాంధీ కూడలి వద్ద నినాదాలు చేస్తూ స్వీట్ల పంపిణీ చేశారు.

# ఆత్మకూరులో ఘనంగా విజయోత్సవ సంబరాలు

ఆత్మకూర్, జూన్ 04(తీన్మార్ న్యూస్): మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మ 5059 మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి పై మహబూబ్నగర్ ఎంపీగా గెలుపొందింది. ఈ సందర్భంగా ఆత్మకూర్ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో అంగరంగ వైభవంగా విజయోత్సవ సంబరాలు బానసంచాలు కాలుస్తూ మిఠాయిలు పంచుకుంటూ అంబరానటి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, మహిళ లీడర్లు, కార్యకర్తలు యువ నాయకులు,



తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోండి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 04 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో జూన్ 8వ తారీఖున జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశంను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి జి. భానుమతి తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకునేందుకు మంచి అవకాశమని తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారమైన కేసులు అప్పిలు కు అవకాశం లేని అంతిమ తీర్పు అని అన్నారు. రాజీ పడదగిన క్రిమినల్ కాంపౌండబల్ కేసులు, సివిల్ కేసులు, యాక్సిడెంట్ కేసులు చిట్ ఫండ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, బ్యాంకు ప్రి –లిటిగేషన్ కేసులు,



టెలిఫోన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున కక్షిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు.

# అమలు కానీ గుట్కా నిషేధం..?

**- మల్హర్ లో విచ్చలవిడిగా అమ్మకాలు**

**- పట్టించుకోని అధికారులు**



మల్హర్ రావు: గుట్కా, పొగాకు తయారీ పదార్థాలను అరికట్టడానికి ప్రభుత్వం గతంలో అధికారిక ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో విక్రయాలు బహిరంగంగానే సాగుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యువతపై ప్రభావం చూపుతున్న డ్రగ్స్, గంజాయిపై ఓవైపు ఉక్కుపాదం మోపుతూనే, మరోవైపు గుట్కా పాన్ మాసాలాలపై నిషేధం విధిస్తూ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ద్వారా ఇటీవల ఉత్తర్వులు జారీ చేయించింది. పొగాకు, నికోటిన్ కలిగిన గుట్కా,పాన్ మాసాలాలపై నిషేధం కొనసాగించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వీటి తయారీ, నిల్వలు, పంపిణీ, రవాణా, అమ్మకాలపై పూర్తిస్థాయిలో నిషేధం విధించినట్లుగా పేర్కొన్నారు. మే 24 నుంచి ఏడాది పాటు నిబంధనలు అమల్లో ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. తాజా ఉత్తర్వుల్లో ఆహారభద్రత ప్రమాణాల చట్టం 2006 ప్రకారం ఈ నిషేధం అమల్లోకి వస్తుందని తెలిసింది. అయిన మండలంలో తాడిచెర్ల, పెద్దతూండ్ల, కొయ్యూర్, రుద్రారం, మల్లారం, కొండంపేట, వళ్లెంకుంట, కాపురం గ్రామాల్లో గుట్కా, పాన్ మసాల వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. కొయ్యూర్, పెద్దతూండ్ల గ్రామాలు కేంద్రాలుగా పెద్దయెత్తున కిరాణ దుకాణాల్లో నిల్వలు పెట్టి మండలంలోని పలు గ్రామాల్లోని కిరాణ దుకాణాల్లో చేరవేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇంతా జరిగినా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

**క్షేత్రస్థాయిలో అమలు కానీ ఆదేశాలు.**

ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిషేధాన్ని అమలు చేయాలని చెప్పి పదిరోజులు కావస్తున్నా క్షేత్రస్థాయిలో ఎక్కడ అమలు కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఆరోగ్యానికి హానికరమైన గుట్కా విక్రయాలను వెంటనే నిర్మూళించాలని, ఇదే అదునుగా బడా వ్యాపారులు సరుకును నల్ల బజారులో అధిక ధరకు విక్రయించే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఇప్పటికే చిరు వ్యాపారులకు విక్రయించే గుట్కా ప్యాకెట్లు సామగ్రిని రెండింతల ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం. ఇదే అదునుగా హెూల్ సెల్ వ్యాపారులతోపాటు పలువురు అక్రమంగా దందా చేసేవారు గుట్కాను వేరువేరు చోట్ల గోదాముల్లో రహస్యంగా నిల్వ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ప్రమాదకర క్యాన్సర్ తదితర వ్యాధుల నుంచి గుట్కా ప్రియులను దూరం చేయాలనే ప్రభుత్వ ఆలోచన ఆదిలోనే హంసపాదుగా మారుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది ఏమైనప్పటికి ఆరోగ్యానికి హాని కలిగించే గుట్కాను నిషేధించాలని ప్రజలు కోరుతున్నారు.

# కరీంనగర్ లో ఏఐతో ప్రచారం

కరీంనగర్: విద్యా సంవత్సరం ఆరంభానికి సమయం దగ్గరపడింది... పాఠశాలలు పునఃప్రారంభం కాబోతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల మద్య అడ్మిషన్ ల పోటీ జరుగుతుంది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్ లు బడిబాట చేపట్టి అడ్మిషన్ ప్రక్రియ కొనసాగిస్తున్నారు. సర్కార్ బడిలో చేరితే అన్ని ఫ్రీ అంటు టీచర్లు ఇంటింటికి తిరిగి పిల్లలను బడిలో చేర్పించే పనిలో నిమగ్నంకాగ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొందరు టీచర్లు అందివచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) యాంకర్ ద్వారా ప్రచారం సాగిస్తున్నారు. ప్రస్తుతం ప్రతిఇంటా స్మార్ట్ ఫోన్ లు ఉండడంతో సోషల్ మీడియా ద్వారా ఏఐ తో సర్కార్ బడిలో చేరితే ఏలాంటి ప్రయోజనాలు ఉంటాయో వివరిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రస్తుతం ఇద్దరు టీచర్లు ఏఐ తో ప్రచారం సాగిస్తు అందరిని ఆకట్టుకుంటున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్ షరీఫ్ అహ్మద్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపయోగించి ప్రమోషనల్ వీడియోను రూపొందించారు. బడిబాటలో బాగంగా తమ బడిలో చేరాలని ప్రచారం సాగిస్తున్నారు పాఠశాల పరిసరాలు,విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఏఐ యాంకర్ ద్వారా వీడియో తయారు చేసి ప్రచారం చేస్తున్నారు. సర్కార్ బడిలో చేరితే ఫీజులు ఉండవు...అడ్మిషన్ టెస్ట్ లేదు... ఉచితంగా విద్యా, ఉచితంగా పుస్తకాలు, నోట్ బుక్క లు అందజేయడం జరుగుతుంది. అడ్మిషన్ పీజలు ఉండవు.. రెండు జతల స్కూల్ డ్రెస్ ఇవ్వడం జరుగుతుంది. మద్యాహ్నాం బొజనం పెట్టడం జరుగుతుందని, ఆహ్లాదకరమైన వాతావరణంలో క్వాలిపైడ్ టీచర్లతో విద్యాబోధన అందించడం జరుగుతుందని, విద్యార్థుల సంక్షేమం కోసం పాటు పడుతోందిని ఏఐ యాంకర్ ద్వారా చెప్పించి ప్రచారం చేస్తున్నారు. బడిబాటతో గ్రామంలో పర్యటించి పిల్లలు ఉన్న ప్రతి ఇంటికి వెళ్ళి అడ్మిషన్ ప్రక్రియ చేపట్టడంతోపాటు ఏఐ ద్వారా ప్రచారం చేయడం గ్రామస్థులను ఆకట్టుకుంది. సాంకేతిక పరిజ్ఞానం సద్వినియోగం చేసుకని ప్రజలకు సర్కార్ బడిని మరింత చేరువయ్యేలా ఏఐ ద్వారా ప్రచారం చేస్తున్నానని ఏఐ వీడియో రూపొందించిన హిందీ టీచర్ షరీఫ్ అహ్మద్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం వట్టెంల హైస్కూల్ హెడ్ సూర్యనారాయణ సైతం స్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేకంగా ఏఐ ద్వారా ప్రచారం సాగిస్తున్నారు. ఈ ఏడాది సెంచరి అడ్మిషన్ల రికార్డు సృష్టించాలని ప్రైవేటు పాఠశాలల కన్నా మెరుగైన విద్య అందించే ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మ్యాథ్స్ టీచర్ అయినప్పటికీ సాంకేతికపై పట్టు సాధించి వినూత్న ప్రచారంతో అందరిని ఆకట్టు కుంటున్నారు. వట్టెంలా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వల్ల ఎలాంటి సౌకర్యాలు వివరిస్తారో తెలియజేస్తూ ఏఐ యాంకర్ తో చెప్పించారు. డిజిటల్ విద్యాబోధన కూడా సాగుతున్న వట్టెంల పాఠశాల ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారైందని వివరించే ప్రయత్నం చేశారు. కంప్యూటర్లు కూడా పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం విద్యతో పాటు ఉచితంగా మద్యాహ్న భోజనం అమలు చేస్తోందని, ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ కూడా ఇస్తోందని వివరిం చారు. ఏఐ యాంకర్ గా తయారు చేసిన వీడియోను వట్టెంలతో పాటు సమీపంలోని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయిస్తున్నారు. సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా వట్టెంల ప్రభుత్వ పాఠశాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే మేలన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్న సంకల్పంతోనే ఏఐ టెక్నాలజీని వినియోగించానని సూర్యనారాయణ తెలిపారు. ప్రస్తుతం ఇద్దరు టీచర్లు ఏఐ ద్వారా సర్కార్ బడిలో అడ్మిషన్ లను పెంచే ప్రక్రియ చేపట్టిన విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో మరికొందరు టీచర్లు అదే పనిలో నిమగ్నమయ్యారు. తమకున్న సాంకేతిక పరిజ్ఞాన్ని సద్వినియోగం చేసుకునేలా ఏఐ యాంకర్ ద్వారా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అందుబాటులోకి వచ్చిన ఆర్టిఫిషియల్ ఇంజలిజెన్స్ ద్వారా ప్రచారం సాగించడం ద్వారా చదువురాని గ్రామీణ ప్రాంత పేరెంట్స్ సైతం అర్థం చేసుకుని పిల్లలను సర్కార్ బడిలో చేర్పించేందుకు ముందుకు వస్తున్నారు. ఏఐ యాంకర్ ద్వారా ప్రచారమే కాదు రాబోయే రోజుల్లో పాఠాలు సైతం బోదిస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. అలా అయితే సర్కార్ బడిలో టీచర్ల కొరత తీరినట్లేనని జనం భావిస్తున్నారు.

# ఇంటర్ క్లాసులు ఆరంభం

హైదరాబాద్, జూన్ 4: తెలంగాణలో జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు ముగియడంతో.. ఇంటర్ తరగతులు ప్రారంభంకానున్నాయి. తెలంగాణలో ఇంటర్ మొదటిదశ ప్రవేశాల ప్రక్రియ మే 9న ప్రారంభమై.. మే 31తో ముగిసింది. జూన్ 30 నాటికి మొదటిదశ ప్రవేశ ప్రక్రియ పూర్తిచేయనున్నారు. మొదటిదశ ప్రవేశాలు పూర్తికాగానే.. రెండోదశ ప్రవేశాలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల కానుంది. మరోవైపు ఏపీలో మొదటి విడత ప్రవేశాల ప్రక్రియ మే 22 నుంచి ప్రారంభంకాగా.. జూన్ 1 వరకు ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నారు. కళాశాలల రీఓపెనింగ్‌కు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు ఇంటర్ అధికారులు చేశారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో తీవ్ర వడగాడ్పులు వీస్తున్న నేపథ్యంలో మొదటివారమంతా.. ప్రభుత్వ, గురుకుల కాలేజీలతోపాటు కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో హాజరుశాతం తక్కువగానే ఉండనుంది. జూన్ రెండోవారం నుంచి విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశముంది. తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోంది. దీంతో జూన్ చివరి వరకూ క్లాసులు జరిగే అవకాశం లేదు. మరోవైపు ప్రైవేట్ కాలేజీల్లో ఇప్పటికే దాదాపు ప్రవేశాల ప్రక్రియ పూర్తయ్యింది. రెండో సంవత్సరం క్లాసులు కూడా ఇప్పటికే ప్రారంభించారు. మొదటి సంవత్సరం తరగతులు కూడా అనధికారికంగానే నడుస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 3 వేలకుపైగానే జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఇందులో 422 వరకు ప్రభుత్వ కాలేజీలు ఉన్నాయి. ఇక గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు తీసేస్తే 1400 ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. వీటన్నింటికీ ఇంటర్‌బోర్డు అనుబంధ గుర్తింపు ఇవ్వాలి. ఇప్పటికే చాలావరకు గుర్తింపు ప్రక్రియ పూర్తికాగా.. సరైన డాక్యుమెంట్లు సమర్పించని కారణంగా ఇంకా 600 ప్రైవేట్ కాలేజీలకు గుర్తింపు దక్కలేదు. అనుమతి రాకముందే.. ఆయా కాలేజీలు ప కొనసాగించినట్టు తెలుస్తోంది. ఒక్కో కాలేజీ రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేశాయి. వేల సంఖ్యలో విద్యార్థులను చేర్చుకున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 72వేల మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులుంటే, ప్రైవేటు కాలేజీల్లో 2.35 లక్షల మంది ఉన్నారు. ఆఖరిదశ వరకూ అప్లియేషన్ల ప్రక్రియ కొనసాగించడం వల్ల ప్రతీ సంవత్సరం విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు.

**లెక్చరర్ల కొరత..**

ఇంటర్ తరగతులు ప్రారంభమవుతున్నా.. ఇప్పటివరకు కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లను రెన్యువల్ ప్రక్రియ చేయనేలేదు. ఇప్పటి వరకు కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లను రెన్యువల్ చేయలేదు. కనీసం రెన్యువల్‌కు ఇంటర్ బోర్డు ప్రతిపాదనలు కూడా పంపలేదని తెలిసింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రెన్యువల్ సాధ్యం కాదనే ఆలోచనతో అధికారులు దీనిని పట్టించుకోలేదు. మరోవైపు ఇతర శాఖలు మాత్రం కాంట్రాక్టు ఉద్యోగులను రెన్యువల్ చేసుకున్నాయి. మిగిలిన శాఖల సంగతి ఎలావున్నా.. ఇంటర్‌లో కాంట్రాక్టు లెక్చరర్లు కీలకం. 470 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో రెగ్యులర్ జేఎల్స్ 900 మంది పనిచేస్తుంటే, కాంట్రాక్టు జేఎల్స్ 3,600 మంది ఉన్నారు. మరో 1,030 మంది గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్నారు. అంటే కాంట్రాక్టు, గెస్ట్ ఫ్యాకల్టీ లేకపోతే ప్రభుత్వ జూనియర్ కాలేజీలు నడపడం వీలుకాదు. అలాంటి కీలకమైన జూనియర్ కాలేజీల విషయంలో ఇంటర్ విద్యాశాఖ ఇలా వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# టోల్ చార్జీలు పెంపు

హైదరాబాద్: దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. దీంతో మళ్లీ బాదుడు మొదలైంది. ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని టోల్ ఛార్జీల పెంపు వాయిదా వేసిన కేంద్రం... జూన్ 3 నుంచి ఛార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించింది. దేశ వ్యాప్తంగా జాతీయ రహదారులపై టోల్ ఛార్జీలు పెరిగాయి. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఓఆర్ఆర్ టోల్ ఛార్జీలు పెంచుతున్నట్లు...నిర్వహణ సంస్థ ఐఆర్బీ ప్రకటించింది. గ్రేటర్ పరిధిలో 2 లేన్ల సర్వీస్ రోడ్లతో 158 కి.మీ పొడవు, 8 లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్ ప్రెస్ వే తో కలిసి ఓఆర్ఆర్ ఉంది. ఓఆర్ఆర్ పై ఐఆర్బీ గోల్కొండ ఎక్స్ ప్రెస్ వే సంస్థ గత ఏడాది నుంచి టోల్ రుసుములు వసూలు చేస్తుంది. జూన్ 3 నుంచి ఓఆర్ఆర్ పై టోల్ రుసుములు 2024–25 టోల్ నిబంధనల ప్రకారం పెంచుతున్నట్లు నిర్వహణ సంస్థ ప్రకటించింది. ఏటా ఏప్రిల్ 1న టోల్ రుసుములు మార్పులు చేస్తుంటారు. అయితే ఈ ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా టోల్ పెంపు వాయిదా పడింది. ఓఆర్ఆర్ పై టోల్ వివరాలు – ప్రతి కి.మీకి రేటు(రూపాయల్లో)

కారు/జీపు/వ్యాను/ఎల్ఎమ్వీ/ఎస్యూవీ/ఎమ్వీవీ – రూ.2.34

ఎల్సీవీ/మిని బస్ –రూ.3.77

బస్/2 యాగ్జిల్ ట్రక్– రూ.6.69

3 యాగ్జిల్ వాణిజ్య వాహనం – రూ.8.63

భారీ నిర్మాణ మెషినరీ/ఎర్త్ మూవింగ్ ఎక్విప్మెంట్/4,5,6 యాగ్జిల్ ట్రక్కులు –రూ.12.40

ఓవర్ సైజ్డ్ వాహనాలు(7 లేదా అంతకంటే ఎక్కువ యాగ్జిల్స్) – రూ.15.09

పెరిగిన టోల్ ఛార్జీలు (జూన్ 3) నేటి అర్ధరాత్రి 12.00 నుంచి అమల్లోకి రానున్నాయి. కొత్త ఛార్జీలపై అవగాహనకు టోల్ ప్లాజా వద్ద బోర్డులు ఏర్పాటు చేసినట్లు నిర్వహణ సంస్థ తెలిపింది. వాహనదారులు సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు. కొత్త టోల్ రేట్లు, రోజు వారీ పాసులు, నెలవారీ పాసులు కోసం హెచ్.ఎం.డి.ఎ వెబ్ సైట్ ను సందర్శించండి. ఎన్‌హెచ్ఏఐ ఉత్తర్వుల మేరకు టోల్‌ప్లాజాల వద్ద టోల్ రుసుములు జూన్ 3 నుంచి పెరగనున్నాయి. ఏటా ఏప్రిల్ 1న టోల్ రుసుములు పెంచుతుండగా ఈసారి లోక్‌సభ ఎన్నికల కారణంగా టోల్ ఛార్జీల పెంపును వాయిదా వేయాలని ఈసీ ఆదేశించింది. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ జూన్ 1తో ముగియడంతో టోల్ ధరల పెంపునకు ఈసీ అనుమతి ఇచ్చింది. దీంతో ఎన్‌హెచ్ఏఐ ఉత్తర్వులు జారీ చేసింది. టోల్ ఛార్జీల పెంపు సగటున 5 శాతం వరకు ఉంటుంది. పెంచిన ధరలు మార్చి 31, 2025 వరకు అమలులో ఉంటాయని ఎన్‌హెచ్ఏఐ ప్రకటించింది. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై... తెలంగాణలోని పంతంగి, కొర్లపహాడ్, ఏపీలో చిల్లకల్లు వద్ద టోల్‌ప్లాజాలను జీఎంఆర్ నిర్వహిస్తోంది. కార్లు, జీపులు, వ్యాన్లకు ఒక వైపు ప్రయాణానికి రూ.5, ఇరువైపులా కలిపి రూ.10, తేలికపాటి వాణిజ్య వాహనాలు ఒక వైపు ప్రయాణానికి రూ.10, ఇరువైపులా కలిపి రూ.20, బస్సులు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ.25, ఇరువైపులా రూ.35, భారీ రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ.35, ఇరువైపులా రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. స్థానికులకు నెలవారీ పాస్ రూ.330 నుంచి రూ. 340కి పెంచినట్లు పేర్కొన్నారు.

# వర్తక,వాణిజ్య వ్యాపారులు మున్సిపల్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

**-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత**

**-నిబంధనలు పాటించనిచో జరిమానాలు విధిస్తాం**

**-మంథని మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి హెచ్చరిక**

మంథని: మంథని మున్సిపల్ పరిధిలోని వర్తక, వాణిజ్య వ్యాపారాలు నిర్వహించే నిర్వాహకులు మున్సిపల్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి సూచించారు. మంథని పట్టణంలోని పలు వీధులను మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ చెత్తా చెదరాలను వేస్తూ తమ పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచడమే కాకుండా చుట్టుపక్కల వారికి అసౌకర్యాలు కలిగిస్తున్నారని అటువంటి చర్యలను ఇకనైనా మానుకోవాలని లేనిపక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేస్తూ జరిమానాలను విధిస్తామని హెచ్చరించారు.

నిత్యం తమ సిబ్బంది వాహనాల ద్వారా చెత్తను సేకరిస్తున్నారని అయినప్పటికీ కొంతమంది వ్యాపారస్తులు తమ దుకాణాలలోని చెత్తను ఇష్టాను రీతిలో రోడ్లపై వేస్తున్నారని అటువంటి చర్యలను ఎట్టి పరిస్థితిలో సహించబోమని కచ్చితంగా మున్సిపల్ సిబ్బందికి సహకరిస్తూ వ్యాపారాలను నిర్వహించుకోవాలని సూచించారు.

మంథని కేంద్రం మనందరికీ ఇల్లు లాంటిదని మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని ఆ బాధ్యతను ప్రతి ఒక్కరు కచ్చితంగా నిర్వర్తించాల్సిందేనని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి, చొప్పకట్ల హనుమంతు, కుర్ర లింగయ్య లతోపాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ పాల ధరలు పెంచిన మదర్ డెయిరీ ..

**రూ.2 మేర ధరలు పెంపు ...**

హైదరాబాద్: ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ మదర్ డెయిరీ మళ్లీ పాల ధరలు పెంచేసింది అన్ని రకాల ఉత్పత్తులపై రూ.2 మేర ధరలు పెంచినట్లు మదర్ డెయిరీ తెలిపింది. గత 15 నెలలుగా ఇన్‌పుట్ కాస్ట్ పెరగడంతో పాల ధరలు పెంచక తప్పలేదని పేర్కొంది. పెరిగిన ధరలు దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తాయని తెలిపింది. తాజా పెంపుతో టోకెన్ మిల్క్ (బల్క్ వెండెడ్ మిల్క్) లీటర్ ధర రూ.2 పెరిగి రూ.52 నుంచి రూ.54కు చేరింది. అదే సమయంలో టోన్డ్ మిల్క్ లీటర్ ధర రూ.54 నుంచి రూ.56కు, ఆవు పాల ధర రూ.56 నుంచి రూ.58కి, ఫుల్ క్రీమ్ మిల్క్ ధర రూ.66 నుంచి రూ.68కి, గేదె పాలు లీటరు ధర రూ.70 నుంచి రూ.72కు డబుల్ టోన్డ్ మిల్క్ ధర రూ.48 నుంచి రూ.50కి పెరిగింది. మరోవైపు గుజరాత్‌కు చెందిన పాల కంపెనీ అమూల్ పాల ధరలను పెంచేసిన విషయం తెలిసిందే. అన్ని రకాల ఉత్పత్తులపై రూ.2 మేర ధరలు పెంచినట్లు 'అమూల్' బ్రాండ్‌తో డెయిరీ ఉత్పత్తులను విక్రయిస్తున్న గుజరాత్ కో–ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆదివారం ప్రకటించింది. అమూల్ బాటలోనే మదర్ డెయిరీ కూడా పాల ఉత్పత్తులను తాజాగా పెంచింది. దేశంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందన్న వార్తల నేపథ్యంలో రెండు సంస్థలు పాల ధరలను పెంచడం గమనార్హం.

# కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**- ఎస్ఐ బాల్‌రామ్, వ్యవసాయ అధికారి అరుణ కుమారి**

**- మండలంలో ఉన్న అధీకృత డీలర్ షాపులను తనిఖీ చేసిన మల్టీ డిసిప్లీనరీ టీం**

ఆమనగల్: కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ బాల్‌రామ్, మండల వ్యవసాయ అధికారి అరుణ కుమారి హెచ్చరించారు. మండలంలోని ఆకుతోటపల్లి గేట్, ముర్తూజపల్లి గేట్, జంగారెడ్డి పల్లి గ్రామంలో ఉన్న అధీకృత ఫెర్టిలైజర్, సీడ్స్, పెస్టిసైడ్స్ దుకాణాలను మండల మల్టీ డిసిప్లీనరీ టీం అధికారులు ఎస్ఐ బాల్‌రామ్, వ్యవసాయ అధికారి అరుణ కుమారి తదితరులు తనిఖీలు నిర్వహించారు. ఆయా షాపుల్లో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన బిల్లులను పరిశీలించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు ఎరువులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. షాపుల ముందు విత్తనాలు ఎరువుల ధరల



పట్టికను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వినోద్ కుమార్, డీలర్లు నరేష్ రెడ్డి, మల్లేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీ ఆశ చూపి రూ. 20 కోట్ల టోకరా..!

**- పరారీలో యువకుడు**

**- నిందితుని ఇంటి వద్ద బాధితుల ఆందోళన**

**- పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని ఆవేదన**

బోడుప్పల్: అధిక వడ్డీ ఆశ చూపి పలువురికి ఓ యువకుడు సుమారు రూ.20 కోట్లు టోకరా వేశాడు. అతడు పరారీలో ఉండగా.. తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ఆందోళన చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, రాఘవేంద్రనగర్ కాలనీలో భాషెట్టి నాగరాజు నివసించేవాడు. పది రూపాయల వడ్డీ ఆశ చూపి చుట్టుపక్కల కాలనీ వాసుల వద్ద సుమారు రూ.20 కోట్లు తీసుకున్నాడు. ఒక్కొక్క వ్యక్తి వద్ద సుమారు రూ.5 లక్షల నుంచి 20 లక్షల వరకు వసూలు చేశాడు. కొందరి నుంచి క్రెడిట్ కార్డుల ద్వారా డబ్బులు కట్టించుకున్నాడు. డబ్బులు తిరిగివ్వాలని అడిగినందుకు మూడు నెలలుగా అందుబాటులోకి రాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. దాంతో మూడు నెలల కిందట బాధితులు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయినా, సమస్య కొలిక్కిరాకపోవడంతో బాధితులు నాగరాజు ఇంటి ముందు ఆందోళనకు దిగారు. వెంటనే తమ డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓ బాధితుడు విలేకరులతో మాట్లాడుతూ.. నిందితుడు స్నేహం ముసుగులో తమను మోసం చేశాడని.. క్రెడిట్ కార్డుల ద్వారా రూ. 10 లక్షలు తీసుకున్నాడని తెలిపారు. మూడు నెలలు వడ్డీ చెల్లించి.. ఆ తర్వాత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్రెడిట్ కార్డు కంపెనీ వాళ్లు డబ్బు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. తనలా కాలనీలో చాలా మంది దగ్గర డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వడం లేదని తెలిపారు. అందరం కలిసి మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, ఆ తర్వాత ఉప్పల్ ఏసీపీకి ఫిర్యాదు చేశామని తెలిపారు.

తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు నరేష్, సాయి, సుల్తాన్, రఫీ, రఘునాథ్, నవీన్, అనీల్, సందీప్, మహేష్, సాయి కష్ణ, రాజశేఖర్, శివ కుమార్ పాల్గొన్నారు. అయితే నాగరాజు బాధితులు బయటకు రాని వారు ఇంకా ఉన్నారని తెలుస్తోంది.

# ఉపాధే లక్ష్యంగా పారిశ్రామిక పాలసీ

**- సహజ వనరుల ప్రాతిపదికగా పరిశ్రమల ఏర్పాటు**

**- యువ పారిశ్రామికవేత్తలకు తొలి ప్రాధాన్యత**

**- కార్పొరేట్ సంస్థల్లో 40 శాతం ఉద్యోగాలు స్థానికులకే**

**- 'దావోస్' డిమాండ్లూ పరిగణనలోకి**




హైదరాబాద్: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎమ్ఎస్ఎమ్ఈ) పాలసీ, ఎక్స్‌పోర్ట్ పాలసీ, న్యూ లైఫ్ సైన్సెస్ పాలసీ, రివైజ్డ్ ఈవీ పాలసీ, మెడికల్ టూరిజం పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలను ప్రభుత్వం రూపొందిస్తున్నది. వీటితో పాటు టెక్స్‌టైల్ పరిశ్రమకు ప్రత్యేకంగా మరో పాలసీని తయారుచేస్తున్నారు. ఇప్పుడున్న పాలసీలకంటే భిన్నంగా, మరింత సరళీకరిస్తూ విధివిధానాలకు రూపకల్పన జరుగుతున్నది. ప్రధానంగా ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా ఆయా జిల్లాల్లోని వనరులను బట్టి క్లస్టర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో 7 లక్షల మంది పారిశ్రామికవేత్తలు ఉండగా, 40 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కొత్త పాలసీల రూపకల్పనలో ఉన్న పరిశ్రమల విస్తరణ, కొత్త పరిశ్రమల స్థాపనను సులభతరం చేసేలా మార్గదర్శకాలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఇటీవల ఆయన దావోస్‌లో జరిగిన ప్రపంచ వాణిజ్య సదస్సుకు హాజరై, రాష్ట్రానికి రూ.40వేల కోట్ల విలువైన పరిశ్రమల స్థాపన, విస్తరణకు ఒప్పందాలు చేసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడున్న విధానాలతో వీటి ఏర్పాటు అలస్యం అవుతుందనీ, విధివిధానాలను సరళీకరిస్తూ రూపొందిస్తే, అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని భావిస్తున్నారు. పారిశ్రామిక వేత్తల షరతులను పరిగణనలోకి తీసుకుంటూనే రాష్ట్రంలో ఏర్పాటయ్యే పరిశ్రమలు, సంస్థల్లో కనీసం 40 శాతం ఉద్యోగావకాశాలు స్థానిక యువతీయువకులకు ఇవ్వాలనే కండీషన్‌ను తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించినట్టు పరిశ్రమలశాఖ వర్గాలు తెలిపాయి. భూముల కేటాయింపు, క్లస్టర్ల ఏర్పాటు, మౌలిక సౌకర్యాల కల్పన కోసం స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, పారిశ్రామిక మౌలిక వసతుల కల్పనా సంస్థల్ని పునరుత్తేజం చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. అయితే పరిశ్రమలకు సంబంధించిన అన్ని వ్యవస్థల్నీ ఒకే గొడుగు కిందికి తెస్తే ఎలా ఉంటుందనే దానిపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. అలాగే బ్యాంకర్లు నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ)గా నిర్ధారించిన పరిశ్రమలకు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందించి, వాటిని నిలబెట్టే ప్రయత్నం చేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన కూడా ప్రభుత్వం చేస్తున్నది. పరిశ్రమల శాఖ రూపొందిస్తున్న విధివిధానాల్లో ఈ అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటున్నట్టు ఉన్నతాధికారులు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల్ని పెట్టుబడిదారుల కోణంలో కాకుండా, నిరుద్యోగులకు ఉపాధి కల్పించే కర్మాగారాలుగా చూసేందుకే ఈ ప్రయత్నం చేస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 43 శాతం అటవీ ప్రాంతం ఉంది. ఇక్కడ వ్యవసాయాధారిత పరిశ్రమలు, టెక్స్‌టైల్, మినరల్ బేస్డ్ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. హైదరాబాద్‌లో ఐటీ, ఫార్మా, బయోటెక్ రంగాలతో పాటు గాజులు, ఇతర అభరాణాలు, అలంకార ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. కరీంనగర్‌లో బొగ్గు ఆధారిత పరిశ్రమలతో పాటు వాణిజ్య పంటలు, నూనె ఉత్పత్తి కేంద్రాలు, వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పనున్నారు. ఖమ్మంలో ఐరన్ ఓర్, బొగ్గు, కాపర్, గ్రానైట్, ఖనిజాలకు సంబంధించిన పరిశ్రమలకు అనుమతులు ఇవ్వనున్నారు. మహబూబ్‌నగర్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిరుధాన్యాల ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇస్తారు. మెదక్ జిల్లాలో చెరుకు, మొక్కజొన్న, గోధుమలు, మిర్చి, మామిడి, బొప్పాయి వంటి ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యత ఇస్తారు. దానికోసం నేషనల్ మ్యానుఫాక్చరింగ్ పాలసీలో భాగంగా 13,000 ఎకరాల్లో ఏర్పాటు చేసిన నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మ్యానుఫాక్చరింగ్ జోన్స్ (నిమ్జ్)లో అనుమతులు ఇస్తారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాల్లో ఎక్కడికక్కడ లభించే ఉత్పత్తుల అధారంగా పరిశ్రమల స్థాపన చేపట్టాలని ప్రభుత్వం భావిస్తుంది. విధివిధానాల రూపకల్పన తుది దశకు చేరింది. వచ్చే రెండు వారాల్లో సీఎం రేవంత్‌రెడ్డితో పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు భేటీ అయ్యి ముసాయిదాపై చర్చించనున్నారు. ఆ తర్వాత పారిశ్రామిక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి అభిప్రాయాలు కూడా తెలుసుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది.

# బక్రీద్ పండుగకు సెలవును ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్ జూన్ 4: ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు చేసుకునే బక్రీద్ పండుగ సెలవును తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం ఈ పండుగ జూన్ 17న ప్రకటించింది. అయితే అర్ధచంద్రాకార నెలవంక దర్శనంపైనే పండుగ తేదీ నిర్ధారణ కానున్నది. నెలవంక జూన్ 7న కనిపిస్తే బక్రీద్ జూన్ 17 ఉంటుంది. లేకుంటే జూన్ 18న ఉంటుంది.బక్రీద్ పండుగకు ముందే వివిధ దుకాణాలలో అమ్మకాలు ఊపందుకున్నాయి. బక్రీద్ కు ముందే పశు వర్తకులు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, యూపీ, మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ కు వస్తున్నారు. వారంతా తాత్కాలిక మార్కెట్లలో తమ జీవాలను అమ్ముతున్నారు.బక్రీద్ పండుగకు సెలవు ఇవ్వడంతో పాటు జూన్ 25న వచ్చే ఈద్–ఈ–ఘదీర్ కు కూడా తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 12వ నెల ధుల్ హిజా&ఝ 10 రోజున బక్రీద్ పండుగ చేసకుంటారు. నాడు మసీదులు, ఈద్గాల వద్ద ముస్లింలు నమాజ్ చేస్తారు. గత ఏడాది ఖుర్బానీకి జంతువుల డిమాండ్ బాగా ఉండింది. నెలవంక దర్శనం మీద బక్రీద్ ఏ రోజనేది ఆధారపడి ఉంటుంది కనుక బక్రీద్ పండుగ రోజును అటుయిటుగా తెలంగాణ ప్రభుత్వం మార్చే అవకాశం కూడా ఉంది. ముస్లింలు బక్రీద్ ను 'ఈద్ అల్–అధా' అని కూడా పిలుస్తారు.

# కోరుట్లలో కత్తిపోట్ల కలకలం

కోరుట్ల: కోరుట్ల పట్టణంలోని హాజీపురా కాలనీలో కత్తిపోట్ల కలకలం సృష్టించాయి... పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణం లోని హాజీపూర్ కాలనీకి చెందిన పాష, సయ్యద్ మొహీనోద్దీన్(65) లు ఒకే ఇంట్లో ఇరువురు వేరువేరు పోర్షన్ లలో అద్దెకుకుంటున్నారు.. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం ఇద్దరి మధ్య బాత్రూం విషయంలో చిన్న వివాదం తలెత్తడంతో పాష కత్తితో సయ్యద్ మొహీనోద్దీన్ పై దాడి చేశాడు. దీంతో మొహీనోద్దీన్ మెడకు కత్తితో తీవ్ర గాయాలు కాగా రక్తస్రావం జరిగింది.. స్థానికులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స ఆనంతరం మెరుగైన వైద్య సేవల కోసం జగిత్యాల ఆస్పత్రికి తరలించారు. మొహీనోద్దీన్ కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# 6 నుంచి బడి బాట

**- 12న స్కూళ్లకు సీఎం, మంత్రులు, ప్రజాప్రతినిధులు**

**- విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫారాల పంపిణీ**

**- 7న ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్**

**- ఫీజు నియంత్రణ మార్గదర్శకాలను మంత్రివర్గ ఉపసంఘానికి పంపిస్తాం : విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం**




హైదరాబాద్: రాష్ట్రంలో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఈనెల ఆరో తేదీ నుంచి ప్రారంభిస్తామని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం చెప్పారు. హైదరాబాద్‌లో పాలిసెట్ ఫలితాల విడుదల సందర్భంగా తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. ఈనెల 12న పాఠశాలలు పున:ప్రారంభమవుతాయని వివరించారు. అదేరోజు పాఠశాలల్లో పండగ వాతావరణం ఉంటుందనీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ బడులను సందర్శిస్తారనీ, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఒక జత బట్టలు (యూనిఫారాలు) విద్యార్థులకు అందనజేస్తారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చదవడం వల్ల అనేక ప్రయోజనాలున్నాయని అన్నారు. ఫీజులు మిగులుతాయనీ, ఖర్చులుండబోవు, ఫలితాలు బాగుంటాయి, ఒత్తిడి లేని చదువు, అర్హులైన ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని వివరించారు. త్రిపుల్‌ఐటీ బాసరలో ఆరేండ్ల ఇంట్రిగేటెడ్ బీటెక్ ప్రవేశాలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇంజినీరింగ్‌లో చేరితే వంద శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుందని చెప్పారు. బడిఈడు పిల్లల్లో పౌష్టికాహార సమస్య ఉందన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించాలనీ, ఫీజుల బారినుంచి ఉపశమనం పొందాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆ డబ్బులను విద్యార్థుల పౌష్టికాహారానికి వినియోగించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీప్రైమరీ విద్యనందిస్తామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. పనులు పూర్తయ్యాయని వివరించారు. ఇంకా మిగిలిన పనులను ఈనెల 12 వరకు పూర్తి చేస్తామ ని అన్నారు. నూతన విద్యావిధానం (ఎన్‌ఈపీ) మీద అనేక అంశాలు ఆధారపడి ఉన్నాయని చెప్పారు. దేశంలో ఏడు రాష్ట్రాలు ఎన్‌ఈపీని సైద్ధాంతికంగా, ఇతర అంశాల పరంగా అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు.

**ఇంజినీరింగ్ తరహాలో ఫీజుల విధానం**

ఇంజినీరింగ్ కాలేజీల తరహాలో ప్రయివేటు పాఠశాలల ఫీజుల విధానాన్ని రూపొందిస్తామని బుర్రా వెంకటేశం చెప్పారు. ప్రతిపాదనలను రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదానికి పంపించామని అన్నారు. ఆ తర్వాత మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘానికి పంపిస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో ఐదుగురు సభ్యులతో ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. 2024–25 విద్యా సంవత్సరాని కి పాఠశాలల యాజమాన్యాలు నిర్ణయించిన ఫీజులే అమల్లో ఉంటాయ న్నారు. 2025–26 విద్యాసంవ త్సరంలో ఫీజుల నియంత్రణ కమిటీ ప్రతిపాదించిన ఫీజులు అమల్లోకి వస్తాయని వివరించారు. ఆ ఫీజుల వివరాలను పాఠశాల నోటీసు బోర్డులో, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని చెప్పారు.

**20 వరకు బదిలీలు, పదోన్నతులు పూర్తి**

ఈనెల ఏడో తేదీన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేస్తామని బుర్రా వెంకటేశం చెప్పారు. ఈనెల 20 వరకు ఆ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. బదిలీల ప్రక్రియను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలనే అంశంపై ఉపాధ్యాయ సంఘాలన్నీ ఏకాభిప్రాయానికి రావాలంటూ ఆయా సంఘాల ప్రతినిధులకు వివరించామని అన్నారు. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 1,22,386 ఉపాధ్యాయ పోస్టులున్నాయనీ, అందులో ప్రస్తుతం 1,03,343 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని వివరించారు. 19,043 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. డీఎస్సీ ద్వారా 11,062 పోస్టులు, డీఎస్సీ–2008 ద్వారా మరో మూడు వేల మందికి కలిపి మొత్తం 14,062 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందుతారని అన్నారు. వారు వస్తే ఉపాధ్యాయుల కొరత తీరుతుందని వివరించారు. మారుమూల ప్రాంతాలు, తండాల్లో విద్యార్థులుండి ఉపాధ్యాయుల్లేకుంటే అవసరమైన చోట విద్యావాలంటీర్లను నియమిస్తామని చెప్పారు.

**పుస్తకాలు, యూనిఫారాలు లాభాపేక్ష లేకుండా అమ్మాలి**

ప్రయివేటు పాఠశాలల్లో లాభాపేక్ష లేకుండా పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ, యూనిఫారాలను విక్రయించాలని బుర్రా వెంకటేశం యాజమాన్యాలను ఆదేశించారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేస్తారని అన్నారు. నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరలకు పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫారాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామనీ, జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

# హైదరాబాద్ లో విషాదం

**గోడ కూలి చిన్నారుల మృతి**

హైదరబాద్, జూన్ 4: చిన్న పాటి వర్షానికే పెనుప్రమాదం జరిగింది. ముక్కుపచ్చలారని చిన్నారులు నిద్రలోనే కన్ను మూశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ దుర్ఘటన కన్నీళ్లు పెట్టిస్తోంది. హైదరాబాద్‌లోని రాజేందర్ నగర్‌లో బాబుల్ రెడ్డి కాలనీలో ఈ విషాదం చోటు చేసుకుంది. రాత్రి కురిసిన వర్షానికి ఇంటి ప్రహరీ గోడ కూలింది. అక్కడే నిద్రిస్తున్న ఇద్దరు చిన్నారులు చనిపోయారు. మరో ఇద్దరు గాయపడ్డారు. ప్రహరీగోడ కూలి ఇంట్లో పడటంతో ఎనిమిదేళ్ల నూర్‌జన్, మూడేళ్ల ఆసిఫ్ పర్వీన్ స్పాట్‌లోనే చనిపోయారు. గాయపడ్డ ఇద్దర్ని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. గోడ కూలిన వెంటనే సహాయక చర్యలు చేపట్టినా ప్రయోజనం లేకపోయింది. అప్పటికే గోడ శిథిలాల కింద చిన్నారులిద్దరు నలిగిపోయి ప్రాణాలు వదిలేశారు. ఈ దుర్ఘటన స్థానికంగా తీవ్ర విషాదం నింపిందిం. నిన్నటి వర్షాలకు వికారాబాద్‌లో కూడా పెద్ద ప్రమాదం తప్పింది. బంట్వారం మండలంలోని నాగవరం వద్ద ఈ ప్రమాదం జరిగింది. వర్షాలకు ఓ వాగు ఉప్పొంగింది. అదే టైంలో అటు నుంచి వస్తున్న కారు అందులో ఇరుక్కుపోయింది. కారు టాప్ మాత్రమే కనిపించే పరిస్థితి ఉంది. దీంతో అందులో ఉన్న వాళ్లు అతి కష్టం మీద ఒడ్డుకు చేరుకున్నారు.

# బేకరీలపై దాడులు

మేడ్చల్: హైదరాబాద్ వ్యాప్తంగా ఆహార భద్రత అధికారులు పలు హోటలలో బేకరీలలో తనిఖీలు చేస్తుంటే మేడ్చల్ జిల్లాలో మాత్రం ఆహార భద్రతాధికారుల జాడ కనబడడం లేదు. సోమవారం మేడ్చల్ పట్టణానికి చెందిన రాధాకృష్ణ రెడ్డి మేడ్చల్ లోని మ్యాక్స్ బేకరీలో బ్రెడ్ కొనుగోలు చేశారు. అనంతరం ఇంటికి తీసుకొని వెళ్లి ఇంట్లో చిన్నారి బ్రెడ్ తినగ అనారోగ్యానికి గురైంది.ఇది గమనించిన రాధ కృష్ణ రెడ్డి బ్రెడ్ మొత్తం కుళ్ళిపోయి ముక్క వాసనతో కనబడింది. ఇదేంటి అని మ్యాక్స్ యజమాన్యం రాధాకృష్ణ ప్రశ్నించగా నిర్లక్ష్యంగా మాక్స్ యజమాని సమాధానం ఇవ్వడంతో రాధాకృష్ణ మేడ్చల్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మేడ్చల్ మున్సిపల్ అధికారులు మ్యాక్స్ బేకరీలో తనిఖీలు నిర్వహిస్తున్నారు

# వేగంగా కదులుతున్న నైరుతి...

హైదరాబాద్, జూన్ 4: దేశంలోకి నైరుతి రుతుపవనాలు) ముందే ప్రవేశించడంతోపాటు చాలా వేగంగా దేశం నలువైపులా విస్తరిస్తున్నాయి. వీటి ప్రభావం అప్పుడే తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురవడంతోపాటు....వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత నెల 30న కేరళను తాకిన రుతుపవనాలు...కర్ణాటక( మీదుగా రాయలసీమలోకి ప్రవేశించాయి. ఈనెల 6న రుతుపవనాలు తెలంగాణను తాకే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది. ఆదివారం హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాల్లో వర్షం కురిసింది.

**ఏపీలోకి రుతుపవనాలు**

కేరళలోకి ముందగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు....కర్ణాటక మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. చాలా రోజుల తర్వాత జూన్ 1, 2 తేదీల్లోనే రుతుపనాలు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభించడానికి రుతుపవనాలు రాక ఎంతో ఆవశ్యకం. రాయలసీమ జిల్లాల్లోకి ప్రవేశించిన రుతుపవనాలు క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. దీని ప్రభావంతో ఏపీలోనూ పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి. ఈనెల 6న రుతుపవనాలు తెలంగాణను తాకే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రాయలసీమలోకి రుతుపవనాల రాకతో తెలంగాణలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆదివారం మొత్తం మబ్బులు పట్టి చిరుజల్లులు కురిశాయి. హైదారాబాద్‌లో అయితే భారీ వర్షమే కురిసింది.

తెలంగాణ జిల్లాల్లో ఈదురుగాలులు

నైరుతి రుతుపవనాల రాకను పురస్కరించుకుని తెలంగాణ జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అసిఫాబాద్ జిల్లా వాంకిడిలో ఈదురుగాలులకు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. జగిత్యాల జిల్లా కోరుట్లలో పిడుగుపడి చెట్లు నేలకూలాయి. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది.

**మూడు రోజులు వర్షాలు**

రాగల మూడురోజులపాటు తెలంగాణ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఉపరితల ఆవర్తన ప్రభావంతో నల్గొండ(, ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డితోపాటు ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. యాద్రాద్రి భువనగిరి జిల్లా వీరవెల్లిలో ఈదురుగాలులకు పశువుల కొట్టం రేకులు ఎగిరిపోయాయి.బీఎన్ తిమ్మాపురంలో ఫొటో స్టూడియో రేకులు పడిపోయి కంప్యూటర్లు, ప్రింటర్, ఫర్నీచర్ ధ్వంసమయ్యాయి. బాచుప్పలో కోళ్లఫాం కూలిపోయింది. మెదక్ జిల్లా వల్లంపట్లలో పిడుగు పాటుతో పాడిగేదె మృతిచెందింది. అలాగే అసిఫాబాద్ జిల్లాలోని గుండి పెద్దవాగులో వంతెన కొట్టుకుపోయింది. జన్నారంలో ఇంటి కప్పు లేచిపోగా...కిష్టంపేటలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. అలాగే పలుచోట్ల మేకలు పిడుగు పాటుకు చనిపోయాయి. హైదరాబాద్‌లోనూ పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి. నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. ఆదివారం కేరళలోని మిగిలిన ప్రాంతాలకు విస్తరించడంతోపాటు తమిళనాడులోని మరికొన్ని ప్రాంతాలకు, కర్ణాటక, ఏపీలోకి ప్రవేశించాయి. రతుపవనాల రాకతోనే తొలకరి జల్లులు కురిసి...రైతులు సాగుకు సిద్ధమవుతుంటారు. ముఖ్యంగా నైరుతి రుతుపవనాలు దకిణ భారతదేంలో విస్తారంగా వర్షాలు కురిసేందుకు కారణమవుతాయి. వీటి రాకతో సకాలంలో వర్షాలు కురవడంతోపాటు....నదులు, రిజర్వాయర్లు నిండిపోతాయి. అందుకే రైతులు నైరుతి రుతుపవనాల కోసం వేయికళ్లతో ఎదురుచూస్తుంటారు. సకాలంలో నైరుతి రుతుపవనాలు విస్తరిస్తుండటంతో ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విత్తన దుకాణాల వద్ద రద్దీ భారీగా పెరిగింది.



# పాలిసెట్ ఫలితాలు విడుదల.. 84.20 శాతం ఉత్తీర్ణత

**బాలికలదే పై చేయి**

హైదరాబాద్ జూన్ 4: తెలంగాణ పాలిసెట్‌లో 84.20 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. హైదరాబాద్‌లోని సాంకేతిక విద్యా భవన్‌లో పాలిసెట్ ఫలితాలను ఫలితాలను విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేశారు. మే 24న నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 92,808 మంది దరఖాస్తు చేసుకోగా 82,809 మంది హాజరయ్యారు. వీరిలో 69,728 మంది (84.20 శాతం) ఉత్తీర్ణులయ్యారు. 46,319 మంది బాలురు పరీక్షకు హాజరవగా 37,269 మంది (80.47 శాతం), 36,496 మంది బాలికల్లో 32,459 మంది (88.94 శాతం) అర్హత సాధించారు. ఇక ఎంపీసీ విభాగంలో 84.20 శాతం, ఎమ్ బైపీసీలో82.48 శాతం ఉత్తీర్ణత నమోదయింది.పరీక్ష రాసిన విద్యార్థులు ష్ట్రబిబిజూబ://బఎబివబి.బివశ్రీజీ నిణజీనిజీ.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో తమ ఫలితాలు చూసుకోవచ్చు. ఇందులో వచ్చిన ర్యాంకుల ఆధారంగా ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫిషరీస్, హార్టికల్చర్ డిప్లొమా కోర్సుల్లో ప్రశేశాలు కల్పిస్తారు.

# నకిలీ విత్తనాలు అమ్మిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు..!

**- నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు..**

**- నకిలీ విత్తనాల అక్రమ రవాణా విక్రయాలకు సంబంధించిన సమాచారం పోలీస్ వారికి అందించాలి..!**

**- నకిలీ విత్తనాల అక్రమ రవాణా నియంత్రించేందుకు పోలీస్ శాఖ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు.?**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల: నకిలీ విత్తనాల అక్రమ రవాణాలను, విక్రయాలను అడ్డుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీల చేస్తున్నామని,అందులో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిరిసిల్ల పట్టణంలోని పెద్ద బజార్ నందుగల విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు, నిర్వహించి ఎలాంటి విత్తనాలు అమ్ముతు న్నారు, బిల్ రసీదులను, విత్తన సంచులను పరిశీలించి మొదలగు అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను అడ్డుకోవ డానికి, పోలీస్ , వ్యవసాయఅధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందిన్నారు. గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, వారియొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిం చడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా మరియు అమ్మిన వ్యక్తుల పై పీడీ యాక్ట్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. రాబోవు నెల రోజులు రోజులు చాలా కీలకమని జిల్లాలో ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు పై ఉంటుందని, జిల్లాలో ఉన్న ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ పై నిఘా ఉంచి నకిలీ విత్తనాల విక్రయాలను, రవాణాను అరికట్టడం జరుగుతుందన్నారు. రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు.జిల్లా ప్రజలకు, రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారనిసమాచారం ఉంటే డయల్ 100 కి లేదా పోలీస్‌వారికి సమాచారం అందించాలనిఎస్పీసూచిం చారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రాచరి, సి.ఐ రఘుపతి, సిబ్బంది ఉన్నారు.

# జియోట్యాగింగ్‌తో 'చేనేత' కు తీవ్ర నష్టం

**- బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిలిచిన సంక్షేమ పథకాలు**

**- రూ.222 కోట్ల బతుకమ్మ చీరల బిల్లుల పెండింగ్**

**- సీఎం దృష్టికి తీసుకెళ్తాం : చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్**



శాయంపేట: బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేనేత మగ్గాలకు జియోట్యాగింగ్ చేసి చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలు అందకుండా చేసి తీవ్ర నష్టం చేసిందని చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ అన్నారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సొసైటీని చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమవారం సందర్శించి కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. చేనేత సొసైటీలో రాట్నం చుడుతున్న మహిళా కార్మికులతో మాట్లాడారు. మగ్గం నేస్తున్న కార్మికులతో మాట్లాడి రోజు కూలి ఎంత వస్తుందని, సంక్షేమ పథకాలు అందుతున్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. చేతినిండా పని లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పొద్దంతా కష్టపడినా కూలీ గిట్టుబాటు కావడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సొసైటీలో 20 లక్షల వస్త్రాలు సిద్ధంగా ఉన్నాయని, టెస్కో కొనుగోలు చేయకపోవడం, బకాయి బిల్లులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సొసైటీ చైర్మెన్ మామిడి శంకర్ లింగం తెలిపారు. అనంతరం మాజీ చైర్మెన్, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాపోలు వీరమోహన్ మాట్లాడారు. మూడేండ్ల క్రితం చేనేత ఐక్యవేదిక స్థాపించి చేనేత, పవర్‌లూమ్ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో పర్యటిస్తూ చేనేత, పవర్‌లూమ్ కార్మికుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 17వేల మగ్గాలు మాత్రమే పనిచేస్తున్నట్టు జియోట్యాగింగ్ ద్వారా అధికారులు చెప్తున్నారని, కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్, నేతన్న బీమా పథకాలను అందించకుండా చేనేతపై గత ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా సొసైటీలను నిర్వీర్యం చేసిందని, 2013లో ఎన్నికలు జరగగా ఆరేండ్లుగా ఇన్‌చార్జి పాలనతో సొసైటీ కొనసాగుతున్నట్టు తెలిపారు. బతుకమ్మ చీరలకు రూ.372 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉండగా, కేవలం రూ.150 కోట్లు నిధులు విడుదల చేసి రూ.222 కోట్లు పెండింగ్‌లో ఉంచారని అన్నారు. సహకార సంఘంలో సభ్యత్వం ఉన్న వారందరికీ ఓటు హక్కు కల్పించాలని, నేతన్న భరోసా పథకాన్ని అందించాలని, అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలని, కూలి రేట్లు పెంచాలని.. పలు సమస్యలపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మెమోరాండం అందజేయనున్నట్టు తెలిపారు. అనంతరం సొసైటీ పాలకవర్గ సభ్యులు చేనేత ఐక్యవేదిక కార్యవర్గ సభ్యులను చేనేత వస్త్రాలతో సన్మానించారు. కార్యక్రమంలో కార్యనిర్వాక అధ్యక్షులు కోమటిపల్లి సదానందం, సీనియర్ ఉపాధ్యక్షులు రాపోలు వెంకటేశ్వర్లు, క్రమశిక్షణ సంఘం చైర్మెన్ కొంగరి నారాయణ, రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు చిందం సునీత, మహిళా కార్యదర్శి బీమానాదుల శారద, మీడియా కార్యదర్శి రావిరాల శ్రీనివాస్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కుడికాల భాస్కర్, సొసైటీ చైర్మెన్ మామిడి శంకర్ లింగం, డైరెక్టర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి పెరిగిన అమూల్ పాల ధరలు..

గుజరాత్‌కు చెందిన పాల కంపెనీ అమూల్ పాల ధరలను మరోసారి పెంచింది. 'అమూల్' బ్రాండ్‌తో పాల ఉత్పత్తులను విక్రయిస్తున్న గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (జీసీఎంఎంఎఫ్) అన్ని రకాల ఉత్పత్తుల ధరలను రూ.2 పెంచినట్లు ప్రకటించింది. పెరిగిన ధరలు ఇవాల్టి ఉదయం నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అమూల్ చివరిసారిగా ఫిబ్రవరి 2023లో ధరలను సవరించింది. GCMMF ప్రకారం.. పాల ఉత్పత్తి, నిర్వహణ ఖర్చుల పెరుగుదల కారణంగా ధరలను సవరించవలసి ఉంటుంది. దాని అనుబంధ పాల సంఘాలు గత ఏడాది కాలంలో రైతులకు 6-8 శాతం నష్టపరిహారాన్ని పెంచాయని పేర్కొంది. అయితే.. తాజా పెంపు వల్ల వారికి మరింత మెరుగైన ధర కట్టిచ్చేందుకు అవకాశం లభిస్తుందని వివరించింది. దీంతో.. అధిక పాల ఉత్పత్తిని ప్రోత్సహించినట్లు అవుతుందని అభిప్రాయపడింది. తాజా పెంపుతో అమూల్ గేదె పాల ధర లీటరు రూ.73కి చేరింది. అర లీటరు రూ.27 అయింది. అమూల్ బంగారం ధర రూ.66 నుంచి రూ.68కి, అమూల్ శక్తి రూ.60కి పెరిగింది. అమూల్ తాజా పాల ధర లీటరు రూ.56కు, అరలీటర్ రూ.28కి పెరిగింది. అమూల్ గోల్డ్ హాఫ్ లీటర్‌కు రూ.34, అమూల్ శక్తి అర లీటర్‌కు రూ.30గా ఉంది. గతంలో అమూల్ పాల ధరలు పెరిగినప్పుడు ఇతర కంపెనీలు కూడా పెంచాయి. ఇప్పుడు కూడా ఈ గుజరాతీ కంపెనీని ఇతర కంపెనీలు అనుసరిస్తే వినియోగదారులపై మరింత భారం పడుతుంది. 2023 ఫిబ్రవరి తర్వాత అమూల్ పాల ధరలను పెంచడం ఇదే తొలిసారి. గుజరాత్ రాష్ట్రంలోని పాల సహకార సంఘాల అపెక్స్ బాడీ అయిన GCMMF సాధారణంగా పాల ధరల పెంపును ముందుగానే ప్రకటిస్తుంది. అయితే తాజాగా నేరుగా పాల ధరను పెంచేసి ధరలను ప్రకటించింది.

దాంతో అమూల్ పాల వినియోగదారులపై లీటరుకు రూ.2 భారం పడనుంది. పశుగ్రాసంతో పాటు పాల ఉత్పత్తి వ్యయం, రవాణా ఖర్చులు పెరగడంతో పాల ధరను పెంచుతూ అమూల్ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

# సామాన్యులకు భారంగా టోల్‌ట్యాక్స్ రేట్లు

**- పెంచిన చార్జీలను ఉపసంహరించుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని**




హైదరాబాద్: పెంచిన టోల్ ట్యాక్స్ చార్జీలు సామాన్యులకు భారంగా మారనున్నాయనీ, వాటిని తక్షణం ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నేటి నుంచి దేశ వ్యాప్తంగా జాతీయ రహదారుల టోల్ టాక్స్ రేట్లను సగటున 5శాతం పెంచుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పెంపుదలను వాయిదా వేసిన కేంద్రం, పోలింగ్ ముగియగానే ప్రయాణీకులపై తీవ్ర భారాన్ని మోపిందని విమర్శించారు. వివిధ రకాల వాహనాలను ఆరు కేటగిరీలుగా విభజించి, హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్‌రోడ్డులో టోల్ చార్జీలను 5శాతం పెంచుతున్నట్టు ఐఆర్‌బీ సంస్థ ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ పెంపుదల రూ.5 నుంచి రూ.50 వరకు పెరుగుతుందని తెలిపారు. ఈ చార్జీలు ప్రజలకు భారం కానున్నాయని పేర్కొన్నారు. ప్రతియేటా టోల్ రుసుం పెంచి వాహనదారులపై భారం మోపడం సరికాదని హితవు పలికారు.. టోల్‌గేట్ల వద్ద మంచినీరు, వాష్‌రూమ్‌లు తదితర కనీస సౌకర్యాలు కల్పించకపోవటంతో పాటు, గ్రామాలకు ఇరువైపుల సర్వీసు రోడ్లు కూడా వెయ్యలేదని తెలిపారు. చాలా సందర్భాల్లో టోల్‌గేట్ల వద్ద ట్రాఫిక్ నియంత్రించటంలో విఫలమవుతున్నారని గుర్తు చేశారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని తెలిపారు. ఈ పెంపుదల సామాన్యుల నడ్డి విరిచి, టోల్‌గేట్ సంస్థల యజమానులకు దోచిపెట్టడమేనని విమర్శించారు.

# తాగునీరు అందక అవస్థలు.

**జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఎక్కడ చూసినా తాగునీటి సమస్య ...**

**పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు.**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని శ్రీరామ్నగర్, ఎర్రగడ్డ, నటరాజు నగర్, నేతాజీ నగర్ ప్రాంతాలలో తాగునీరు లేక పేద ప్రజల గొంతు ఎండుతోంది. సుమారు 40 రోజుల నుండి సమస్య ఎదురవుతున్నప్పటికీ వాటర్ వర్క్స్ అధికారులు మాత్రం తమ గూడును వినిపించుకోవడంలేదని ఎర్రగడ్డ లో ఉన్న వాటర్ వర్క్స్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ముట్టడించారు. పేద ప్రజల గొంతు ఎండిపోతుంటే... నీళ్లు ఎక్కువ దొరకు విక్రయించుకుంటారా అని అధికారులను నిలదీశారు. ఇదిలా ఉండగా పాలు ప్రాంతాలలో 24 గంటలు తాగునీరు వృధా అయ్యే కంటే తమక నీళ్ళు మళ్లిస్తే ఎంతో ఉపయోగకరమని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తమ సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించకపోతే నిరసన కార్యక్రమానికి దిగటం తప్పదని హెచ్చరించారు. అయితే వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీనివాసును స్థానిక ప్రజలు తమకు రెండు గంటల పాటు నీళ్లు ఇవ్వాలని కోరగా అది తన చేతిలో లేదని వాటర్ వర్క్స్ డీజిఎం అనుమతిస్తే తప్ప తాను తాగునీరు ఇవ్వలేనని ఖరాఖండగా చెప్పారు

# మామిడికాయ బస్తాల్లో గంజాయి

**- దీని విలువ సుమారు రూ. 1,19,35,000**

**- ఐదుగురి అరెస్టు, మినీ వ్యాన్‌తో పాటు కారు స్వాధీనం**



మణుగూరు: మామిడికాయల పేరుతో వ్యాపారం నిర్వహిస్తూ గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో అరెస్ట్ చేసినట్టు ఎస్‌హెచ్‌ఓ శ్రీనివాసరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి జిల్లా డొంకరాయి నుంచి మణుగూరు మీదుగా జహీరాబాద్‌కు మినీ వ్యాన్‌లో మామిడికాయల లోడ్ వెళ్తోంది. ఈ క్రమంలో అనుమానం వచ్చిన పోలీసులు వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా.. పోలీసులు ఖంగుతిన్నారు. ఏకంగా 477 కిలోల గంజాయి ఆవాహనంలో లభించింది.దీని విలువ రూ.1,19,35,000 ఉంటుందని పోలీసులు తెలిపారు.వాహనంలో ఉన్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. అలాగే మినీవ్యాన్‌తో పాటు ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలిస్తున్నట్టు తెలిపారు.

# బెంగళూరులో అత్యధిక వర్షపాతం..



హైదరాబాద్ : కర్ణాటక రాజధాని బెంగళూరు నగరం భారీ వర్షాలతో తడిసి ముద్దవుతోంది. రాష్టంలోకి రుతుపవనాలు ఎంట్రీ ఇవ్వడంతో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జూన్ నెలలో ఒక్క రోజులో కురిసిన అత్యధిక వర్షపాతానికి సంబంధించిన 133 ఏళ్ల నాటి రికార్డు బ్రేక్ చేసింది. జూన్ 2వ తేదీన బెంగళూరులో 111.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. గతంలో1891 జూన్ 16న నగరంలో 101.6 మిమీ వర్షపాతం నమోదు కాగా.. ఆ రికార్డుకు తాజా బ్రేక్ పడింది. రెండు రోజుల్లో ఏకంగా 140.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావడం గమనార్హం. దీంతో మూడు రోజుల పాటు బెంగళూరు నగరానికి భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 5వ తేదీ వరకు ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. బెంగళూరులోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం నుంచి కురిసిన వర్షానికి100కు పైగా చెట్లు నేలకొరిగాయి, చెట్ల కొమ్మలు రోడ్లు, ఇళ్లు, వాహనాలపై పడి ఆస్తి నష్టం కూడా జరిగినట్టు తెలుస్తోంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మెట్రో సేవలపైనా తీవ్ర ప్రభావం చూపింది.

# ఉమ్మడి రాజధాని ఇక ముచ్చటే

హైదరాబాద్, జూన్ 4: పదేళ్లుగా ఏపీ, తెలంగాణకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగనుంది. రాష్ట్ర విభజన నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది. ఉమ్మడి రాజధాని గడువు ముగిసింది. ఇదే సమయంలో హైదరాబాద్ లో ఏపీకి కేటాయించిన కొన్న భవనాల భవిష్యత్తుపై సందిగ్ధత నెలకొంది.ఏపీ పునర్విభజన చట్టం- 2014లోని సెక్షన్ 5 ప్రకారం జూన్ 2, 2014 నుంచి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా నిర్ణయించారు. 10 సంవత్సరాలకు మించకుండా హైదరా బాద్ అనేది తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లకు ఉమ్మడి రాజధానిగా ఉండాలి. 10 సంవత్సరాల వ్యవధి ముగిసిన తర్వాత హైదరాబాద్ అనేది తెలంగాణకు శాశ్వత రాజధానిగా ఉంటుంది. ఈ పదేళ్ల కాలంలో పాలన కోసం హైదరాబాద్ లోనూ పలు భవనాలను ఏపీకి కేటాయించింది.ఈ పది సంవత్సరాల కాలంలో. ఏపీ సొంత రాజధానికి షిఫ్ట్ అయ్యే వరకు హైదరాబాద్ నుంచి కార్యకలపాలను నిర్వహించుకునే అవకాశం ఉంది. చట్ట ప్రకారం సచివాలయ సముదాయంలోని కొంత భాగంతో పాటు హైదరాబాద్‌లోని కొన్ని భవనాలను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. అదేవిధంగా సోమాజిగూడ లోని రాజ్‌భవన్‌కు సమీపంలో ఉన్న లేక్‌వ్యూ అతిథి గృహాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి కేటాయించారు.ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత సుమారు ఏడాది పాటు ఆంధ్ర ప్రదేశ్ పరిపాలన హైదరాబాద్ కేంద్రంగా నడిచింది. అయితే అప్పటి ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అమరావతిలో కొత్త రాజధాని నగరాన్ని నిర్మించాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్ 10 సంవత్సరాలు ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ? పొరుగు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్‌ను నిర్వహించడం అసౌకర్యంగా భావించారు.కొత్త రాజధాని నగరం పూర్తయ్యే వరకు వేచి చూడకుండా? చంద్రబాబు నాయుడు పరిపాలనను విజయవాడ - గుంటూరులోని కొన్ని ప్రాంతాలను ఎంచుకున్నారు. ఒక్క ఏడాదిలోనే అమరావతిలోని వెలగపూడిలో రాష్ట్ర సచివాలయాన్ని నిర్మించి, అక్కడ్నుంచే పాలన సాగించారు. ఆ తర్వాత రాష్ట్ర అసెంబ్లీని ఏర్పాటు చేయటంతో పాటు రెండేళ్ల తర్వాత హైకోర్టును కూడా అమరావతికి తరలించారు.ఆ తర్వాత? హైదరాబాద్ లో ఉన్న సచివాలయంలో ఇచ్చిన కొన్ని భవనాలను ఖాళీ చేసి ఏపీ ప్రభుత్వం. తెలంగాణకు అప్పగించింది. కేవలం మూడు భవనాలు మాత్రమే ఏపీ ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. ఇందులో చూస్తే ఆదర్శ్ నగర్‌లోని హెర్మిటేజ్ అధికారిక భవన సముదాయం, లక్డీ-కా-పూల్ వద్ద నేర పరిశోధన విభాగం భవనంతో పాటు లేక్ వ్యూ అతిథి గృహం ఉన్నాయి హైదరాబాద్ తెలంగాణకు ఏకైక రాజధానిగా హైదరాబాద్ అవతరించనుంది. 10 ఏళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన భవనాలను స్వాధీనం చేసుకోవాలని మే 15న జరిగిన అధికారిక సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.తెలంగాణ సచివాలయంలోని సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ? ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ మూడు భవనాల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి ఇటీవలే లేఖ రాసిందని చెప్పారు. ఆంధ్రాలో శాశ్వత భవనాలను ఏర్పాటు చేసుకునే వరకు మరో సంవత్సరం పాటు ఉంచడానికి అనుమతించాలని అభ్యర్థించారని పేర్కొన్నారు. అద్దె చెల్లించేందుకు కూడా సిద్ధమని తెలిపిందని వెల్లడించారు.ఎన్నికల కోడ్ దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభ్యర్థనపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంకా స్పందించలేదు. "మే 20న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ అంశం చర్చకు రావాల్సి ఉంది, అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో అంతర్ రాష్ట్ర విషయాలకు సంబంధిం చిన ఏ అంశాన్ని చర్చించవద్దని భారత ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. దీంతో ఈ అంశంపై చర్చ జరగలేదు" అని సదరు అధికారి చెప్పారు.జూన్ 6వ తేదీన ఎన్నికోడ్ ను ఎత్తివేయనున్నారు. ఏపీలో కూడా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఏపీ అభ్యర్థనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది తేలాల్సి ఉంది

# పట్టణ పరిశుభ్రతతో మెరుగుపరుద్దాం

**పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్**


**మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి- లక్ష్మణ్**



జగిత్యాల: శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ద్వారా జగిత్యాల పట్టణాన్ని పరిశుభ్రతతో మరింత మెరుగుపరుస్తామని అడువాల జ్యోతి- లక్ష్మణ్ తెలిపారు ... పట్టణంలో పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఛైర్పర్సన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతం నుంచి పలు విధుల్లో ఉన్న రోడ్లపై మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని, చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ ట్రాక్టరులో వేయాలని ప్రజలకు సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులను పారదోలేందుకు మున్సిపల్ ఛైర్పర్సన్ ఈ స్పెషల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.. మున్సిపల్ ఛైర్పర్సన్ స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొని, పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని చెప్పారు. డోర్ టూ డోర్ చెత్త సేకరణ వాహనలను ప్రతీరోజు నడిపేలా చూడాలని అధికారులను ఆదేశించారు..శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో రోడ్ల వెంబడి ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించి, డ్రైనేజీలు ఎప్పటి కప్పుడు శుభ్రపరుస్తూ సీజనల్ వ్యాధులకు దూరం ఉండాలంటే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు తెలియజేయలని శానిటేషన్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్, 12వ వార్డు కౌన్సిలర్ నక్క జీవన్, శానిటేషన్ అధికారులు, సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# కూర్పు కుదిరేనా?





### - బ్యాటింగ్ ఆర్డర్ కూర్పుపై ఆసక్తి
### - జైస్వాల్, దూబెలలో ఒకరికే అవకాశం!
### - రేపు ఐర్లాండ్‌తో భారత్ తొలి పోరు

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2021, 2022 ఎడిషన్లలో టీమ్ ఇండియా విఫలమైంది. 2021లో ఏకంగా గ్రూప్ దశలో నిష్క్రమించగా.. 2022లో సెమీఫైనల్స్‌లో పరాజయం చవిచూసింది. 2024 టీ20 ప్రపంచకప్ సవాల్‌కు టీమ్ ఇండియా అంత గొప్పగా సన్నద్ధమైనట్టు అనిపించదు. గత ప్రపంచకప్‌లో ఆడిన జట్టు, వ్యూహంతోనే మళ్లీ ఇప్పుడూ ఆడేందుకు సిద్ధమైన టీమ్ ఇండియా%ఔ% ఫలితం మాత్రం భిన్నంగా ఉండాలని కోరుకుంటుంది. 2022 టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లో ఇంగ్లాండ్‌తో ఆడిన భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో ఏడుగురులో కనీసం ఐదుగురు ఇప్పుడున్న జట్టులోనూ ఉన్నారు. గాయంతో రవీంద్ర జడేజా దూరమైనా.. అక్షర్ పటేల్ ఆటతీరు జడేజా శైలి దాదాపుగా ఒకటే. 2024 టీ20 ప్రపంచకప్‌కు సిద్ధమయ్యేందుకు టీమ్ ఇండియా గత ఏడాదిన్నరగా వ్యూహాత్మంగా పెద్దగా శ్రమ పడినట్టు కనిపించదు. ఇతర జట్లు పొట్టి ఫార్మాట్‌లో వేగంగా మ్యాచ్‌ను గతిని మార్చగల కుర్రాళ్లకు అవకాశాలు కల్పిస్తుండగా.. భారత జట్టులో మాత్రం స్టార్‌డమ్ మేనియా నడుస్తోంది. అగ్ర క్రికెటర్లకే జట్టులో అగ్ర తాంబూలం అందించే సంప్రదాయం కొనసాగిస్తున్నారు. సెలక్షన్ కమిటీ, జట్టు మేనేజ్‌మెంట్, కెప్టెన్, కోచ్.. ఇలా అందరూ ప్రపంచకప్ ముంగిట నిద్ర లేచారు!.ఓ మూడు నెలల ముందు వరకు ప్రపంచకప్‌లో కెప్టెన్ ఎవరనే అంశం సైతం ఎవరికీ తెలియదు. ప్రపంచకప్ టైటిల్ వేటను గతంలో ప్రయత్నించిన వారే మరోసారి ఇప్పుడూ వేటాడుతున్నారు. కూర్పు కీలకం : భారత క్రికెట్ సంస్థాగతంగా ఓ సమస్యను ఎదుర్కొంటుంది. స్టార్‌డమ్ ఎక్కువగా పెద్దపీట వేయటం భారత క్రికెట్‌కు చేటు చేస్తోంది. ప్రస్తుతం టీ20 ప్రపంచకప్ జట్టులో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మతో జట్టుకు ఎంత లాభమో, అంతే నష్టం కూడా!. వన్డే ఫార్మాట్‌లో కోహ్లి, రోహిత్ విలువ వెలకట్టలేనిది. కానీ టీ20ల్లో మాత్రం వెటరన్ స్టార్స్ కాస్త వెనుకబడ్డారు. సంప్రదాయ బ్యాటింగ్ శైలి కారణంగానే 2016 సెమీఫైనల్లో వెస్టిండీస్ చేతిలో దెబ్బతిన్న విషయం ఇక్కడ మరిచిపోకూడదు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, యశస్వి జైస్వాల్ రూపంలో ముగ్గురు ఓపెనర్లు అందుబాటులో ఉన్నారు. విరాట్ కోహ్లి ఇటీవల ఐపీఎల్‌లో పరుగుల వరద పారించాడు. 741 పరుగులతో ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. రోహిత్ శర్మ ఎటాకింగ్ శైలి, అనుభవం తీసి పారేయలేం. రోహిత్, కోహ్లి ఓపెనర్లు వచ్చినప్పుడు.. లెఫ్ట్ ఆర్మ్ పేసర్లను ఎదుర్కొవటం తలనొప్పి కానుంది. ఇటీవల కోహ్లి కాస్త మెరుగైనా.. లెఫ్టార్మ్ పేసర్లపై ఎదురుదాడి చేసే పరిస్థితి లేదు. నాకౌట్ మ్యాచుల్లో అగ్ర జట్లు ఈ బలహీనతపై ఫోకస్ చేసేందుకు అవకాశం ఉంది. యశస్వి జైస్వాల్‌ను ఓపెనర్‌గా తీసుకొస్తే.. రోహిత్ కుదురుకునేందుకు సమయం తీసుకోవచ్చు. జైస్వాల్ పవర్‌ప్లేతో ఎదురుదాడి చేస్తే.. ఆ తర్వాత రోహిత్ శర్మ మొదలుపెట్టవచ్చు. కానీ నం.3 బ్యాటర్‌గా విరాట్ కోహ్లి లేదా సూర్యకుమార్ యాదవ్ అనే అంశం మరో సమస్య. సూర్యకుమార్ యాదవ్ నాల్గో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తే రిషబ్ పంత్ మరో స్థానం వెనక్కి వెళ్లాల్సి ఉంటుంది. రోహిత్, కోహ్లిలలో ఎవరో ఒకరు కనీసం పది ఓవర్ల పాటు క్రీజులో ఉండగలరు. దీంతో మిడిల్ ఆర్డర్, లోయర్ మిడిల్ ఆర్డర్ డెత్ ఓవర్లలో ఊచకోతకు అనువైన వాతావరణం ఏర్పడనుంది. రవీంద్ర జడేజా, శివం దూబె సైతం రేసులోనే నిలిచారు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తుది జట్టులో ఖాయం. సూర్యకుమార్ యాదవ్‌ను ఫామ్‌తో సంబంధం లేకుండా టీ20 జట్టులో చేర్చవచ్చు. గ్రూప్ దశలో విఫలమైనా నాకౌట్‌లో సూర్య ప్రభావం ఊహించని స్థాయిలో ఉంటుంది. ఓ వికెట్ కీపర్, ఇద్దరు ఆల్‌రౌండర్లు అవసరం. ఇక్కడితోనే ఆరు బెర్తులు అయ్యాయి. బౌలింగ్ విభాగంలో జశ్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్ రాక టీమ్ ఇండియాకు గొప్ప బలం. పేస్‌తో బుమ్రా, స్పిన్‌తో కుల్దీప్ ఏం చేయగలరో ప్రత్యర్థులకు బాగా తెలుసు. ఇద్దరు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లు జట్టులో కచ్చితంగా ఉండాల్సిందే. ఐదో బౌలర్ కోటా ఓవర్లను ఇద్దరు ఆల్‌రౌండర్లు సమానంగా పంచుకోవాల్సి ఉంటుంది. అప్పుడు దూబె, జైస్వాల్ ఇద్దరినీ తుది జట్టులో చేర్చుకునే అవకాశం ఏర్పడుతుంది. కానీ ప్రస్తుతం నలుగురు బౌలర్లతో బరిలోకి దిగే సాహసం ఏ జట్టూ చేయబోదు. దీంతో జైస్వాల్, శివం దూబెలలో ఎవరో ఒకరే తుది జట్టులో నిలవాల్సి ఉంటుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా.. బ్యాటింగ్ లైనప్ టాప్-6. ఏడో బ్యాటర్‌గా యశస్వి జైస్వాల్, శివం దూబెలలో ఎవరో ఒకరికి అవకాశం ఉంది. గత ప్రపంచకప్‌తో పోల్చితే ఈ సారి యశస్వి జైస్వాల్, శివం దూబె మాత్రమే కొత్త. వాస్తవికంగా చూస్తే.. పొట్టి ఫార్మాట్‌లో యశస్వి జైస్వాల్, శివం దూబెలకు కచ్చితంగా చోటు ఇవ్వాలి. పరిస్థితులకు తగినట్టు తుది జట్టు కూర్పు ఎంచుకుంటే గతం కంటే భిన్నమైన ఫలితం వచ్చేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సంప్రదాయ పద్ధతిలోనే సాగుతామంటే గతంలో మాదిరిగానే ఇంటిబాట పట్టేందుకు పెద్దగా సమయం పట్టదు!.

# పసికూనల సూపర్ థ్రిల్లర్

### - ఓమన్‌పై నమీబియా ఉత్కంఠ విజయం
### - సూపర్ ఓవర్‌లో ఓమన్‌కు తప్పని ఓటమి
### - ఓమన్ 109/10, నమీబియా 109/6



ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో అగ్రజట్ల అమీతుమీ ఆరంభం కాకముందే.. పొట్టి కప్పు సమరం హీటెక్కింది. ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య అమెరికా అదరగొట్టగా.. రెండో రోజు పసికూనల పోరు ఉగ్రూతలూగించింది. నమీబియా, ఓమన్ మ్యాచ్ ఆఖరు బంతి వరకు ఉత్కంఠ లేపింది. ఇరు జట్ల స్కోర్లు టై కాగా.. మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. సూపర్ ఓవర్ థ్రిల్లర్‌లో నమీబియా మెరుపు విజయం ఖాతాలో వేసుకుంది. తొలుత ఓమన్, నమీబియా 109 పరుగులు చేయగా.. సూపర్ ఓవర్‌లో నమీబియా 21 పరుగులు చేయగా.. ఓమన్ 10 పరుగులే చేసింది.

బ్రిడ్జ్‌టౌన్: పసికూనల మ్యాచ్‌తో టీ20 ప్రపంచకప్ మరింత ఆసక్తికరంగా మారింది!. సూపర్ ఓవర్‌కు దారితీసిన మ్యాచ్‌లో నమీబియా మెరుపు విజయం సాధించింది. సూపర్ ఓవర్‌లో నమీబియా తొలుత 21/0 పరుగులు చేసింది. బిలాల్ ఖాన్ ఓవర్లో డెవిడ్ వైసీ ఓ ఫోర్, సిక్సర్‌తో మెరువగా.. ఆ తర్వాత ఎరాస్మస్ సైతం రెండు బౌండరీలతో చెలరేగాడు. ఛేదనలో ఓమన్ చతికిల పడింది. డెవిడ్ వైసీ సూపర్ ఓవర్‌ను అద్భుతంగా వేశాడు. తొలి ఐదు బంతులకు ఓమన్ నాలుగు పరుగులే చేసింది. ఆఖరు బంతికి ఆకిబ్ సిక్సర్ బాదినా.. అప్పటికే నమీబియా విజయం ఖాతాలో వేసుకుంది. అంతకు ముందు ఓమన్ 19.4 ఓవర్లలో 109 పరుగులకే కుప్పకూ లింది. డెవిడ్ వైసీ (3/28), రూబెన్ (4/21) విజృంభించటంతో ఓమన్ బ్యాటర్లు చతికిల పడ్డారు. ఖలీద్ (34, 39 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), జీసన్ మక్సూద్ (22, 20 బంతుల్లో 4 ఫోర్లు) రాణించారు. ఛేదనలో నమీబియా జాన్ (45, 48 బంతుల్లో 6 ఫోర్లు), నికోలాస్ డెవిన్ (24, 31 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) మెరిశారు. ఆఖరు ఓవర్లో ఐదు పరుగులు అవసరం కాగా.. నమీబియా నాలుగు పరుగులే చేసింది.దీంతో నమీబియా, ఓమన్ స్కోర్లు సమం అయ్యాయి. నమీబియా ఆల్‌రౌండర్ డెవిడ్ వైసీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. ఓమన్‌పై విజయంతో నమీబియా గ్రూప్-బిలో పాయింట్ల ఖాతా తెరిచింది. నమీబియా రెండు పాయింట్లు సాధించి గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది. డెవిడ్, రూబెన్ విజృంభణ : టాస్ నెగ్గిన నమీబియా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పేసర్లు రూబెన్ , డెవిడ్ చెలరేగటంతో ఓమన్ టాప్ ఆర్డర్ విలవిల్లాడింది. కశ్యప్ ప్రజాపతి (0), నసీం ఖుషీ (6), ఆకిబ్ (0)లను రూబెన్ ఆరంభంలోనే సాగనంపాడు. జీషన్ మక్సూద్ (22), ఖలీద్ (34) నాల్గో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నమోదు చేశారు. అయాన్ ఖాన్ (15) సైతం విలువైన పరుగులు జోడించాడు. మహ్మద్ నదీమ్ (6), మెహ్రాన్ ఖాన్ (7), షకీల్ (11), ఖలీముల్లా (2) లోయర్ ఆర్డర్‌లో ఒక్కో పరుగు జత చేశారు. 19.4 ఓవర్లలోనే ఓమన్ కుప్పకూలింది. 109 పరుగులకే ఆలౌటైంది. జాన్ మెరిసినా.. : 110 పరుగుల ఛేదనలో నమీబియా బ్యాటర్లు మెరిసినా.. డెత్ ఓవర్లలో ఓమన్ బౌలర్లు పుంజుకున్నారు. ఓపెనర్ మైకల్ వాన్ లింగెన్ (0) డకౌట్‌గా నిష్క్రమించినా.. నికోలాస్ (24), జాన్ (45) రెండో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. ఆరు ఫోర్లతో మెరిసిన జాన్.. నమీబియాను గెలుపు దిశగా తీసుకెళ్లాడు. నికోలాస్, జాన్‌లు నిష్క్రమించగా.. నమీబియా ఒత్తిడిలో పడింది. ఎరాస్మస్ (13), స్మిత్ (8), గ్రీన్ (0) నిరాశపరిచారు. ఆఖరు ఓవర్లో డెవిడ్ వైసీ (9 నాటౌట్) క్రీజులో నిలిచినా.. ఐదు పరుగులు చేయటంలో విఫలమయ్యాడు. 20 ఓవర్లలో 6 వికెట్లకు నమీబియా 109 పరుగులే చేసింది. మెహ్రాన్ ఖాన్ (3/7) మూడు వికెట్లతో మెరువగా.. బిలాల్ ఖాన్ (1/25), అకిబ్ (1/17) రాణించారు.

# నమీబియా సూపర్

### లో స్కోరింగ్ థ్రిల్లర్‌లో అద్భుత విజయంపోరాడి ఓడిన ఒమన్.. రాణించిన డేవిడ్ వీస్



పొట్టి ప్రపంచకప్ ఆరంభంలోనే సంచలనాలకు వేదికవుతోంది. ఈసారి 20 జట్లతో నిర్వహిస్తున్న ఈ టోర్నీలో 'పసికూన'లు సైతం సత్తా చాటుతున్నాయి.

తొలిరోజు అమెరికా, కెనడా 'హైస్కోరింగ్ గేమ్' అభిమానులను ఉ ర్రూతలూగిస్తే రెండో రోజు నమీబియా, ఒమన్ మధ్య బార్బడోస్ వేదికగా జరిగిన 'లో స్కోరింగ్ థ్రిల్లర్' ఫ్యాన్స్‌కు అసలైన టీ20 మజాను పంచింది. ఇరుజట్లూ 109 పరుగులు చేయడానికి నానా తంటాలు పడటంతో మ్యాచ్ 'టై'గా ముగిసింది. కానీ ఫలితం నిర్ణయించే 'సూపర్ ఓవర్'లో అదరగొట్టిన నమీబియానే విజయం వరించింది. ఆ జట్టు ఆల్‌రౌండర్ డేవిడ్ వీస్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఓడినా ఒమన్ పోరాటం ఆకట్టుకుంది.

బార్బడోస్: టీ20 ఫార్మాట్ అంటేనే బ్యాటర్ల బాదుడుకు మారుపేరు. కానీ స్వల్ప స్కోర్లు నమోదైన మ్యాచ్‌లలోనే అసలైన క్రికెట్ మజా ఉ ఒటుందనడానికి మరో నిదర్శనం సోమవారం బార్బడోస్ వేదికగా నమీబియా, ఒమన్ మధ్య జరిగిన మ్యాచ్. గ్రూప్-బిలో ఈ జట్ల మధ్య జరిగిన పోరులో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఒమన్.. 19.4 ఓవర్లలో 109 పరుగులకే ఆలౌటైంది. ఖలీద్ కైల్ (39 బంతుల్లో 34, 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో నమీబియా సైతం 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 109 పరుగుల వద్దే ఆగిపోవడంతో మ్యాచ్ 'టై' అయింది. సూపర్ ఓవర్‌లో నమీబియా 21 రన్స్ స్కోరు చేయగా ఒమన్ 10 పరుగులే చేసింది. నమీబియా ఆల్‌రౌండర్, 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' డేవిడ్ వీస్ బంతితో పాటు బ్యాట్‌తోనూ రాణించి ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

**'ట్రబుల్'మెన్:**

ఒమన్ ఇన్నింగ్స్ తొలి రెండు బంతుల్లో రెండు వికెట్లు. 10 పరుగులకే ముగ్గురు ఔట్. నమీబియా పేసర్ ట్రంపెల్‌మెన్ (4/21) విజృంభణతో ఒమన్ వణికిపోయింది. అతడి ధాటికి ఒమన్ బ్యాటర్లు క్రీజులో నిలవలేక వచ్చినోళ్లు వచ్చినట్టే పెవిలియన్‌కు చేరారు. మధ్య ఓవర్లలో వీస్ (3/28) కూడా రెచ్చిపోవడంతో ఒమన్ కుదేలైంది. ఈ ఇద్దరి ధాటికి ఆ జట్టు బ్యాటర్లలో ఏకంగా ఏడుగురు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.

**ఫ్రైలింక్ పోరాడినా..:**

స్వల్ప ఛేదనలో నమీబియా సైతం తొలి బంతికే వికెట్ కోల్పోయింది. కానీ ఓపెనర్లు నికోలస్ డేవిన్ (24), జాన్ ఫ్రైలింక్ (48 బంతుల్లో 45, 6 ఫోర్లు) ఆ జట్టును విజయం దిశగా నడిపారు. కానీ కీలక సమయంలో ఒమన్ బౌలర్లు సమిష్టిగా రాణించి నికోలస్‌తో పాటు కెప్టెన్ ఎరాస్మస్ (13), స్మిత్ (8), ఫ్రైలింక్, గ్రీన్ (0) వికెట్ల పడగొట్టి ఆ జట్టుపై ఒత్తిడి పెంచారు. విజయానికి ఆఖరి ఓవర్‌లో నమీబియా 5 పరుగులు చేయకపోవడంతో ఆట సూపర్ ఓవర్‌కు దారి తీసింది.

**సూపర్ సాగిందిలా..**

సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన నమీబియా తరఫున డేవిడ్ వీస్.. 4,6,2,1 స్కోరు చేయగా ఎరాస్మస్ 4,4 బాదడంతో ఆ జట్టు 21 పరుగులు చేసింది. కానీ ఒమన్.. 2 వికెట్లు కోల్పోయి 10 పరుగులే చేసింది. వీస్ 2 వికెట్లు పడగొట్టాడు.

సంక్షిప్త స్కోర్లు:


ఒమన్: 19.4 ఓవర్లలో 109 ఆలౌట్ (ఖలీద్ 34, జీషన్ 22, ట్రంపెల్‌మెన్ 4/21, వీస్ 3/28).

నమీబియా: 20 ఓవర్లలో 109/6 (ఫ్రైలింక్ 45, డేవిన్ 24, మెహ్రాన్ 3/7, అయాన్ 1/12)

# సూపర్ సబలెంక

### - క్వార్టర్‌ఫైనల్లో సబలెంక, రిబకినా
### - ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ 2024

పారిస్ (ఫ్రాన్స్) : ఫ్రెంచ్ ఓపెన్‌లో బెలారస్ భామ, రెండో సీడ్ సబలెంక సూపర్ షో కొనసాగుతుంది. మహిళల సింగిల్స్ నాల్గో రౌండ్‌లో 6-2, 6-3తో సబలెంక అలవోక విజయం సాధించింది. అమెరికా క్రీడాకారిణి ఎమ్మా నవ్వారోపై వరుస సెట్లలో గెలుపొందింది. ఏడు ఏస్‌లు, నాలుగు బ్రేక్ పాయింట్లతో సబలెంక అదరగొట్టింది. పాయింట్ల పరంగా 64-41తో సబలెంక తిరుగులేని ఆధిపత్యం చూపించి క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. కజకిస్థాన్ క్రీడాకారిణి ఎలెనా రిబకినా సైతం క్వార్టర్స్‌కు చేరుకుంది. 6-4, 6-3తో ఉక్రెయిన్ అమ్మాయి ఎలినా స్విట్లోనాపై వరుస సెట్లలో విజయం సాధించింది. ఐదు ఏస్‌లు, ఐదు బ్రేక్ పాయింట్లు సాధించిన రిబకినా క్వార్టర్‌ఫైనల్లో జేస్మిన్‌తో తలపడనుంది. ఇటలీ అమ్మాయి జేస్మిన్ 4-6, 6-0, 6-1తో ఎలినాపై మూడు సెట్ల మ్యాచ్‌లో విజయం సాధించింది. మహిళల



క్వార్టర్‌ఫైనల్లో నేడు కొకొ గాఫ్‌తో, జేబుర్.. ఇగా స్వైటెక్‌తో ఒండ్రుసోవా తలపడనున్నారు. పురుషుల సింగిల్స్‌లో రెండో సీడ్ జానిక్ సినర్ (ఇటలీ) 2-6, 6-3, 6-2, 6-1తో మౌటెట్‌పై విజయం సాధించి క్వార్టర్‌ఫైనల్లో కాలుమోపాడు.

# 'బాబూ, నువ్వు క్రికెటరా.. లేదా టెర్రరిస్టా.. టీమిండియాపై ఇంత ద్వేషమా'

ప్రస్తుతం టీ20 వరల్డ్ కప్ 2024 మొదలైంది. ఎప్పటిలానే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ ఫ్యాన్స్ భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్ కోసం ఎదురుచూస్తున్నారు.

ఈ క్రమంలో పాకిస్థాన్ ప్లేయర్ రిజ్వాన్ కొన్ని ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు. 2021 టీ20 ప్రపంచకప్‌లో భారత్‌ను పాకిస్థాన్ ఓడించడమే పీసీబీ మాజీ చీఫ్ రమీజ్ రాజా ప్రధాన లక్ష్యమని వెల్లడించాడు. ఈ టోర్నమెంట్‌లో ఐసీసీ టీ20 ప్రపంచ కప్ మొదలైనప్పటి నుంచి మొదటిసారిగా భారతదేశంపై పాకిస్థాన్ చరిత్రాత్మక విజయాన్ని సాధించింది. ఈ విజయానికి ముందు, 2016 వరకు జరిగిన ప్రతి %ు%20 ప్రపంచ కప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించింది. 2021 %ఖూజు%లో జరిగిన %ు%20 ప్రపంచ కప్‌లో, పాకిస్థాన్ చివరకు భారత్‌పై పైచేయి సాధించింది. పాక్‌కి మెగా టోర్నీలో ఘన విజయం అందించిన కెప్టెన్‌గా బాబర్ అజామ్ నిలిచాడు. వైస్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ కూడా కీలక పాత్ర పోషించాడు. ఇద్దరూ అజేయ భాగస్వామ్యంతో పాక్‌ను గెలిపించారు. దీన్ని అంతర్జాతీయ క్రికెట్‌లో పాకిస్థాన్ సాధించిన గొప్ప విజయాల్లో ఒకటిగా పేర్కొనవచ్చు.

మహ్మద్ రిజ్వాన్ కామెంట్స్

తాజాగా 2024 టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందు జరిగిన ఓ కార్యక్రమంలో మహ్మద్ రిజ్వాన్ మాట్లాడాడు. భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌ల తీవ్రత, ప్రపంచ వ్యాప్తంగా ఉండే ఆసక్తి గురించి ప్రస్తావించాడు. ఇతర మ్యాచ్‌లను అయినా క్రికెట్ ఫ్యాన్స్ మిస్ అవుతారని, చివరికి ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ లేదా మరెక్కడైనా భారత్-పాకిస్థాన్ మ్యాచ్ అంటే తప్పక చూస్తారని పేర్కొన్నాడు.

రిజ్వాన్ 2021 ప్రపంచకప్‌లో ఆడిన మ్యాచ్‌కి సంబంధించి తన



వ్యక్తిగత అనుభవాన్ని షేర్ చేసుకున్నాడు. మొత్తం 152 పరుగుల లక్ష్యంతో బాబర్ అజామ్‌తో కలిసి మైదానంలోకి అడుగుపెట్టిన సమయాన్ని గుర్తు చేసుకున్నాడు. ఈ వికెట్ కీపర్ బ్యాటర్‌కి ప్రపంచ కప్ స్టేజ్‌లో ఆడటం అదే మొదటిసారి. మ్యాచ్‌లో భారీ ఒత్తిడి ఉ న్నప్పటికీ , తాను చాలా ప్రశాంతంగా ఉన్నానని రిజ్వాన్ చెప్పాడు. 'భారత్, పాక్ మ్యాచ్ కోసం ప్రపంచం మొత్తం ఎదురు చూస్తోంది. అదే నా మొదటి వరల్డ్ కప్. కానీ నాకు ప్రతిదీ చాలా సాధారణంగా ఉంది. మేము గెలిచిన తర్వాత, ఆ మ్యాచ్ ఎంత కీలకం, ఏం సాధించామో తెలిసింది.' అని పేర్కొన్నాడు.

పాకిస్థాన్ విజయానికి ప్రజల స్పందన

భారత్‌పై 10 వికెట్ల తేడాతో విజయం సాధించిన తర్వాత పాకిస్థాన్‌లో ప్రజల రెస్పాన్స్‌ను రిజ్వాన్ వివరించాడు. కొంతమంది దుకాణదారులు కొనుగోలు చేసిన వస్తువులకు డబ్బులు తీసుకోలేదని చెప్పాడు.

# కెప్టెన్‌పై వేటు.. సన్‌రైజర్స్ ఆటగాళ్ల రిటైన్ లిస్ట్ ఇదే!

ఐపీఎల్-2024లో టైటిల్ సాధించనప్పటికీ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఈ సీజన్ సూపర్ హిట్టే అయ్యింది. టీ20 ఫార్మాట్‌లో సరికొత్త బ్యాటింగ్ ట్రెండ్‌ను పరిచయం చేసింది. క్రికెట్ ప్రపంచం ఉలిక్కిపడేలా, ప్రత్యర్థులు సలామ్ కొట్టేలా విధ్వంసం నెలకొల్పింది. రికార్డులను బ్రేక్ చేస్తూ చరిత్రను తిరగరాస్తూ పోరాడింది. అత్యధిక స్కోరు రికార్డును రెండు సార్లు బ్రేక్ చేసింది. అలాగే ఓ సీజన్‌లో జట్టు పరంగా అత్యధిక సిక్సర్లు, పవర్‌ప్లే, 10 ఓవర్లలో అత్యధిక స్కోరు రికార్డులు నమోదు చేసింది. అయితే టోర్నీ ఆద్యంతం విజయాలతో హోరెత్తించిన సన్‌రైజర్స్ తుదిమెట్టుపై మాత్రం బోల్తా పడింది. ఫైనల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓటమిపాలై కప్‌ను చేజార్చుకుంది. కనీస పోటీ ఇవ్వకుండానే ప్రత్యర్థికి దాసోహమైంది. వచ్చే సీజన్‌లో పొరపాట్లను సరిదిద్దుకుని కప్‌ను సాధించాలని భావిస్తోంది. అయితే ఐపీఎల్-2025కు ముందు మెగా వేలం జరగనుంది. ఈ నేపథ్యంలో ఏ ఫ్రాంచైజీ అయినా పరిమిత సంఖ్యలో మాత్రమే ఆటగాళ్లను అట్టిపెట్టుకోగలదు. గత నిబంధనల ప్రకారం నలుగురు ఆటగాళ్లను ఉంచుకొని మిగిలిన అందరినీ వదులుకోవాల్సి ఉంటుంది. ఆ నలుగురిలో ఇద్దరు భారతీయులు, ఇద్దరు విదేశీ క్రికెటర్లు లేదా ముగ్గురు ఇండియన్ ప్లేయర్లు, ఓ విదేశీ క్రికెటర్‌ను తమ జట్టుతో ఉంచుకోవచ్చు. రైట్ టూ మ్యాచ్ (ఆర్‌టీఎమ్) కార్డ్ ద్వారా మరో ఆటగాడిని దక్కించుకోవచ్చు. 2022 మెగా వేలానికి ముందు సన్‌రైజర్స్ కేవలం ముగ్గురు ప్లేయర్లను మాత్రమే రిటైన్ చేసుకుంది. కేన్ విలియమ్సన్, అబ్దుల్ సమద్, ఉమ్రాన్ మాలిక్‌ను అట్టిపెట్టుకుంది. కానీ 2023 వేలానికి ముందు కేన్ మామను విడుదల చేసింది. అయితే అప్పటి పరిస్థితులతో పోలిస్తే ఇప్పుడు సన్‌రైజర్స్ టీమ్ ఎంతో స్ట్రాంగ్‌గా ఉ ంది. విదేశీ ప్లేయర్లు హెన్రిచ్ క్లాసెన్, ట్రావిస్ హెడ్, మార్క్రమ్, ప్యాట్ కమిన్స్‌లతో, భారత ఆటగాళ్లు నితీశ్ రెడ్డి, నటరాజన్, భువనేశ్వర్, షాబాజ్ అహ్మద్, జయదేవ్ ఉనద్కత్, రాహుల్ త్రిపాఠిలతో జట్టు కూర్పు సమతూకంగా ఉంది. కానీ, మెగా వేలానికి ముందు నలుగురు ప్లేయర్లు మాత్రమే ఉంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ఏఏ ఆటగాళ్లు ఫ్రాంచైజీతో ఉంటారనే ఆసక్తి అందరిలో నెలకొంది. అయితే జట్టును దూకుడుగా నడిపించిన కెప్టెన్ కమిన్స్‌ను వదులుకోవాలని ఫ్రాంచైజీ ఆలోచిస్తోంది. కమిన్స్‌ను గత వేలంలో రూ.20.25 కోట్ల రికార్డు ధరకు సొంతం చేసుకున్నారు. అయితే కమిన్స్‌ను రిటైన్ చేసుకుంటే సన్‌రైజర్స్ గత నిబంధనల ప్రకారం అదే భారీ మొత్తాన్ని వెచ్చించదు. ఈ నేపథ్యంలో కమిన్స్ ఆ మొత్తాన్ని అంగకీరిస్తాడో లేదో చూడాలి. అయితే రైట్ టూ మ్యాచ్ కార్డ్ ద్వారా కమిన్స్‌ను సొంతం చేసుకోవాలనే బ్యాకప్ ప్లాన్‌తో సన్‌రైజర్స్ ఉంది. ఇక ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్‌ను రిటైన్ చేసుకోవాలని సన్‌రైజర్స్ భావిస్తోంది. భారత యువ ఆటగాళ్లలో అభిషేక్ శర్మ, నటరాజన్‌ను అట్టిపెట్టుకోవాలని యోచిస్తోంది. అలాగే నితీశ్ రెడ్డిని కూడా ఎస్‌ఆర్‌హెచ్ ఓ ఫ్రాంచైజీ కన్నేసింది. నిబంధనలు మార్చి రెండు ఆరీటీఎమ్‌లకు అవకాశం ఇస్తూ నితీశ్‌ను దక్కించుకోవాలని చూస్తోంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**